# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

బుధవారం
హైదరాబాద్
26.03.2025

సంపుటి : 15 సంచిక: 197
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## కింగ్స్ పంజాబ్ టైటాన్స్‌పై అద్భుత విజయం

ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ గుజరాత్ టైటాన్స్‌పై అద్భుత విజయం సాధించింది. కొత్త కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అజేయ అర్ధసెంచరీతో చెలరేగిన వేళ పంజాబ్ భారీ స్కోరు అందుకుంది. గుజరాత్ బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ అయ్యర్ వీరవిహారం చేశాడు. లక్ష్యఛేదనలో సుదర్శన్, బట్లర్, రూథర్‌ఫర్డ్ పోరాడినా..ఇంప్యాక్ట్ ప్లేయర్ విజయ్‌కుమార్ రంగప్రవేశంతో మ్యాచ్ పంజాబ్ దిక్కు మొగ్గింది.

## ఏప్రిల్ 3న ముహూర్తం

- కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం తేదీ ఖరారు
- ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు
- బీసీల నుంచి శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్
- రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్

**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉంది. ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి చోటు దక్కే అవకాశం ఉంది. బీసీలో శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్‌కు.. ఎస్సీలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి చోటు దక్కే అవకాశం ఉంది. మొత్తం ఆరు ఖాళీల్లో నాలుగైదు స్థానాలు భర్తీ చేసే అవకాశం ఉంది. మైనారిటీలకు అవకాశమిస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.

# అసెంబ్లీలో లిక్కర్‌పంచాది

- ''బెల్టు' షాపులు తీసేస్తామన్నారు ఏమైంది?
- ఆదాయం కోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలు పెంచుతారా?
- కొత్త మద్యం పాలసీ విత్ డ్రా చేసుకోవాలి
- అసెంబ్లీలో బీఆర్ఎస్ నేత ప్రశాంత్‌రెడ్డి ప్రశ్న
- మీరు రేషన్ షాపుల్లోనూ లిక్కర్ అమ్మారంటూ మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్
- బెల్ట్ షాపులను ఎంకరేజ్ చేయబోమని వెల్లడి
- బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దే: మంత్రి జూపల్లి



**చట్టం , హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాలు మంగళవారం వాడీవేడీగా జరిగాయి. కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణ, లిక్కర్‌రేట్ల పెంపుపై బీఆర్ఎస్ నాయకులుప్రభుత్వాన్ని నిలదీశారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల డిమాండ్‌చేశారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్‌ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఫైర్‌అయ్యారు. ఆఖరికి రేషన్షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని సెటైర్‌వేశారు. 'బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరం. బెల్టు షాపులు మేం పెంచలేదు. అలాంటివి మేం ఎంకరేజ్ చెయ్యబోం. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నం. బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగ చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయి. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుంది. అడ్మినిస్ట్రేషన్ లో రీఫామ్ తెస్తాం. దీని వల్ల రెవెన్యూ పెంచుకుంటాం' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

ఆ ఘనత బీఆర్ఎస్ దే:మంత్రి జూపల్లి కృష్ణారావు

బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్‌ఆర్‌ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్ధం అని, హరీష్‌రావు, కేటీఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధానమిచ్చారు.



## హవాలా డబ్బుతో గోల్డ్‌కొనుగోలు

**చట్టం, బెంగళూరు:** దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ అరెస్టయిన కన్నడ నటి రన్యారావు కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. విదేశంలో ఆమె బంగారం కొనుగోలు చేసేందుకు హవాలా డబ్బును వినియోగించినట్లు విచారణలో తేలింది. స్వయంగా రన్యారావు దీన్ని అంగీకరించినట్లు డీఆర్ఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. బంగారం కొనుగోలు కోసం హవాలా మార్గాల ద్వారా నగదు బదిలీ చేసినట్లు రన్యారావు అంగీకరించారని డీఆర్ఐ తెలిపింది. నటి బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా డీఆర్ఐ తమ విచారణలో తేలిన విషయాలను న్యాయస్థానానికి వివరించింది. కాగా.. అక్రమంగా బంగారాన్ని తీసుకొస్తూ బెంగళూరు ఎయిర్‌పోర్టులో రన్యారావు అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. ఆమెను మార్చి 3న అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో మరో నిందితుడు తరుణ్‌రాజ్‌కు ఆమె ఆర్థిక సహాయం చేసినట్లు విచారణలో తేలింది. ఆమె పంపిన డబ్బుతోనే అతడు దుబాయ్ నుంచి హైదరాబాద్ వెళ్లాడని అధికారులు ఆరోపించారు. బ్యాంకాక్, జెనీవాకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేవారని పేర్కొన్నారు. హోటల్ వ్యాపారి తరుణ్‌రాజ్, రన్యారావు స్నేహితులని.. వీరిద్దరూ 2023లో దుబాయ్‌లో విరా డైమండ్స్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సీ అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని తెలిపారు. వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని విచారణలో తేలింది. ఈ స్మగ్లింగ్ కేసులో రోజుకో కొత్త విషయం బయటకొస్తోంది. ఆమె హవాలా మార్గాల్లో నగదు చెల్లించి బంగారం కొనుగోలు చేసినట్లు తాజాగా డీఆర్ఐ అధికారులు ఆరోపించారు.

## పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయిందా

- పార్టీ ఫిరాయింపుదారులపై చర్యలకు సంబంధించి గతంలో తీర్పులు ఉన్నాయ్
- ఎప్పటిలోగా తేల్చాలనే విషయంలో గత తీర్పులు స్పష్టంగా చెప్పలేదు
- అలాంటప్పుడు ఆ తీర్పును కాదని ఎలా ముందుకు వెళ్లగలం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌బీఆర్‌గవాయ్‌ధర్మాసనం కామెంట్స్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ



**చట్టం, న్యూఢిల్లీ:** పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్‌ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదన్నారు. నోటీసు కూడా ఇవ్వలేదని చెప్పారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడారని.. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్ లోనే ఉన్నామంటున్నారని చెప్పారు. ''ఫిర్యాదులపై ఏం చేస్తారో.. 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని కోర్టు ఆదేశించింది. అయినా పార్టీ మారిన వారికి స్పీకర్ నోటీసులు ఇవ్వలేదు. ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీసు ఇచ్చారు. 3 వారాల్లో రిప్లై ఇవ్వాలని.. ఫిబ్రవరి 13న స్పీకర్ నోటీసులు ఇచ్చారు. ఇప్పటికి 3 వారాలైంది.. నోటీసులు ఎటు వెళ్లాయో తెలియదు. మేము ఫిర్యాదు చేసి ఏడాదైనా స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదు'' అని సుందరం తెలిపారు. ఈక్రమంలో స్పందించిన జడ్జి జస్టిస్ గవాయ్.. పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయిందా అని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యవహారాల్లో రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ఎప్పటిలోగా తేల్చాలనే విషయంలో గత తీర్పులు స్పష్టంగా చెప్పలేదని పేర్కొంది. అలాంటప్పుడు ఆ తీర్పును కాదని ఎలా ముందుకు వెళ్లగలమని చెప్పింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్నించింది. పిటిషనర్ల వాదనలు ముగియడంతో విచారణను సుప్రీంకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

## నాకు హోంశాఖ అంటే ఇష్టం

- ఏ పదవి వచ్చినా సమర్ధవంతంగా నిర్వహిస్తా
- కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలి
- మనసులో మాట బయటపెట్టిన రాజ్ గోపాల్‌రెడ్డి



**చట్టం , హైదరాబాద్:** మంత్రి పదవిపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి వస్తదనుకుంటున్నట్లు చెప్పారు. అయితే తనకు హోంశాఖ అంటే ఇష్టమని అన్నారు. ఏ పదవి వచ్చినా సమర్ధవంతంగా నిర్వహిస్తా.. ప్రజల పక్షాన నిలబడతానని చెప్పారు. కెపాసిటీని బట్టి మంత్రులను ఎంపిక చేయాలన్నారు. కేబినెట్ విస్తరణపై ఢిల్లీలో సీరియస్ గానే చర్చ జరిగినట్లు ఉందన్నారు. అయితే తనకు ఇప్పటి వరకు ఢిల్లీ నుంచి ఎలాంటి ఫోన్ రాలేదని చెప్పారు రాజ్ గోపాల్ రెడ్డి. త్వరలో కానున్న కేబినెట్ విస్తరణలో రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తదనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## దంతెవాడలో మరో ఎన్‌కౌంటర్

- నలుగురు మావోయిస్టులు మృతి
- మరికొందరికి తీవ్ర గాయాలు
- మృతుల్లో మావోయిస్టు నేత సుధీర్ అలియాస్ సుధాకర్



**చట్టం , భద్రాచలం:** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా.. మరికొంత మందికి తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం. కాగా ప్రస్తుతం భద్రతా బలగాలు, మవోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి. దీంతో ఈ ఎన్ కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. సంఘటన స్థలం నుంచి మావోయిస్టుల మృత దేహాలను, ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌ని బస్తర్ పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించారు. మృతుల్లో మావోయిస్టు నేత సుధీర్ అలియాస్ సుధాకర్ ఉన్నారని..ఆయనపై కోటి రూపాయల నగదు రివార్డు ఉందని తెలిపారు. ప్రస్తుతం ఎన్ కౌంటర్ కొనసాగుతోందని చెప్పారు. మార్చి 20న బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మరణించారు. ఆ తర్వాత జరిగిన ఎన్ కౌంటర్లలో 5గురు చనిపోయారు. దీంతో గడిచిన 85 రోజుల్లో ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్లలో 125 మంది మావోయిస్టులు చనిపోయారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు (డీఐజీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), కమాండో బెటాలియన్ ఫర్ రిజొల్యూట్ యాక్షన్ (కోబ్రా), సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ సంయుక్త బలగాలు ఛత్తీస్ గఢ్ అడవుల్లో మావోయిస్టుల వేట సాగిస్తున్నాయి.

## యూపీఐతో పీఎఫ్

**చట్టం న్యూఢిల్లీ:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కీలక సంస్కరణలు దిశగా అడుగులు వస్తోంది. ఈపీఎఫ్ నుంచి నిధుల ఉపసంహరణను సులభతరం చేయనుంది. త్వరలో యూపీఐ నగదు విత్ డ్రా చేసుకునే సదుపాయం అందుబాటులోకి రానుంది. ఇందుకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ప్రతిపాదనలకు కార్మిక శాఖ ఆమోదం తెలిపిందని ఆ శాఖ కార్యదర్శి సుమిత్రా దావ్రా తెలిపారు. ఈ ఏడాది మే లేదా జూన్ నుంచి ఉద్యోగులు పీఎఫ్ మొత్తాలను ఏటీఎం, యూపీఐ ద్వారా విత్‌డ్రా చేసుకునే సదుపాయం అందుబాటులోకి రానుందని వెల్లడించారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థతో ఆమె మాట్లాడారు. ప్రావిడెండ్ ఫండ్స్




నిధులు పొందే విషయంలో చందాదారులు అనూహ్య మార్పులు చూడబోతున్నారని తెలిపారు. కేవలం నగదు విత్‌డ్రా మాత్రమే కాకుండా.. పీఎఫ్‌లో ఎంత మొత్తం ఉందో కూడా యూపీఐ ద్వారా చూసుకోవచ్చని చెప్పారు. ఆటోమేటెడ్ సిస్టమ్ విధానంలో 1 లక్ష రూపాయల వరకు విత్‌డ్రా చేసుకోవచ్చని చెప్పారు. కోరుకున్న అకౌంట్‌కు ఆ నగదును బదిలీ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## క్రికెట్‌బెట్టింగ్‌కు యువకుడు బలి

- రూ.లక్ష నష్టపోయి ఆత్మహత్య
- గౌడవెల్లి పరిధిలో ఘటన



**చట్టం, హైదరాబాద్:** క్రికెట్ బెట్టింగ్‌కు యువకుడు బలి అయ్యాడు. రూ.లక్ష నష్టపోయి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన సోమేశ్(29) గౌడవెల్లి పరిధిలో రైల్వే పట్టాల మీద పడుకొని, ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ఏపీలోని అనకాపల్లి జిల్లా చోడవరం మండలం భోగాపురం గ్రామానికి చెందిన రమణ 25 ఏండ్ల కిందట బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చాడు. గుండ్లపోచంపల్లిలో నివాసం ఉంటున్నాడు. రమణ కుమారుడు సోమేశ్ దేవరయాంజాల్ పరిధిలోని ఓ ప్రైవేటు సంస్థలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడిన సోమేశ్.. సోమవారం నాడు జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో బెట్టింగ్ పెట్టి రూ.లక్ష పోగొట్టుకున్నాడు. బెట్టింగ్‌లో పోగొట్టిన లక్ష రూపాయల్లో తాను పనిచేస్తున్న సంస్థకు చెందిన డబ్బులు కూడా ఉండటం గమనార్హం. ఇలా సోమేశ్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టడం ఇదే తొలిసారి ఏమీ కాదు. నాలుగేళ్ల క్రితం అక్క పెళ్లి కోసం అప్పు చేసి తీసుకొచ్చిన రూ.3లక్షలను కూడా ఇలాగే బెట్టింగ్‌లో పెట్టి పోగొట్టుకున్నాడు. అప్పుడు కుటుంబంలో గొడవలు జరిగాయి. గట్టిగా బెదిరిస్తే కొడుకు ఏ అఘాయిత్యానికి పాల్పడకూడదన్న తలంపుతో తల్లిదండ్రులే అప్పులు తీర్చారు. అప్పట్నుంచి బెట్టింగ్‌ల జోలికి వెళ్లకుండా బుద్ధిగా ఉన్నాడు. ఇప్పుడు మళ్లీ ఇన్ని రోజుల తర్వాత బెట్టింగ్ పెట్టి రూ.లక్ష పోగొట్టాడు. ఈ విషయం తెలిస్తే తల్లిదండ్రులు ఏమంటారో అని సోమేశ్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు.

## రూ.50 వేల లోపు లోన్‌మొత్తం మాఫీ

- రూ.లక్ష లోపు రుణం తీసుకుంటే 10% మాఫీ
- రూ.2 లక్షల లోపు లోన్ తీసుకుంటే 20% మాఫీ
- రాజీవ్‌యువ వికాసం గైడ్‌లైన్స్‌విడుదల



**చట్టం, హైదరాబాద్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు ఆర్థిక చేయూతను ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ స్కీమ్‌లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రూ.4 లక్షల వరకు రుణాలు ఇవ్వబోతున్నారు. రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం కాగా..మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు. తాజాగా ఈ స్కీమ్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. రూ.50 వేల లోపు రుణం తీసుకుంటే 100 శాతం సబ్సిడీ వర్తిస్తుందని, రూ.లక్ష లోపు రుణం తీసుకుంటే 10% మాఫీ, రూ.2 లక్షల లోపు లోన్ తీసుకుంటే 20% మాఫీ ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. రాజీవ్‌యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి ఆదాయం ఎంత ఉండాలో కూడా ప్రభుత్వం సూచించింది. గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం రూ.1.50 లక్షలకు మించకూడదు, అర్బన్ ఏరియాలో వారి ఆదాయం రూ.2 లక్షలు మించకూడదు. అలాగే నాన్ అగ్రికల్చర్ యూనిట్లకు 21 నుంచి 55 ఏండ్ల లోపు వారు అర్హులు. అగ్రికల్చర్ దరఖాస్తుదారులకు 60 ఏండ్లు ఏజ్ లిమిట్ ఉంటుంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. అయితే చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుంది. వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదు. అలాంటి వ్యాపారులకు నూరుశాతం రాయితీతో రుణాలను మంజూరు చేయనుంది.

# ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులు సిగ్గు చేటు

▶ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆశా కార్యకర్తలకు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని, గత ఎన్నికల సమయంలో అశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని కోరుతూ హైదరాబాద్ కు వేళ్తున్న సందర్భంగా ఎక్కడా పెడితే అక్కడ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని, తమ న్యాయమైన డిమాండ్ లను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని అశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు బోడికే స్వప్న అన్నారు. అశా కార్యకర్తల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఇందల్ వాయి ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా అశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు బోడికే స్వప్న మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను మహిళలు అని చుడకుండ ప్రభుత్వం పోలిసులు తో ఎక్కడా పడితే అక్కడ సోమవారం రాత్రి నుండే అరెస్టులకు పూనుకున్నారని దుయ్యబట్టారు. తము చాలీచాలని వేతనాలతో దశాబ్ద కాలం పాటు పనులు చేస్తున్నామని పనికి తగ్గ వేతనం లేక తమ కుటుంబాలు ఇబ్బందుల్లో ఉన్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెసు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడికే స్వప్న, నిర్మల, ప్రమీల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా రాములోరి కల్యాణం నిర్వహించాలి

▶ అధికారుల సమావేశంలో సూచించిన వేములవాడ ఆర్డీఓ రాజేశ్వరరావు



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ యందు తేది: 30032025 నుండి తేది: 06042025 వరకు 8 రోజుల పాటు ఉగాది, శ్రీరామనవరాత్రోత్సవములు వైభవంగా నిర్వహించుటకు ఈరోజు ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ యందు వేములవాడ రెవెన్యూ అధికారి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు మరియు సంబంధిత ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్డిఓ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో కె వినోద్ మాట్లాడుతూ రామనవమి కి వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు క్యూలైన్ లో ఏర్పాటు, పారిశుద్ధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ వారిని కోరారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లు మరియు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. మహాశివరాత్రి జాతర ఏ విధంగానైతే అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేశారో, అదేవిధంగా శ్రీరామనవమి రోజున కల్యాణ మహోత్సవం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశమునకు హాజరైన వివిధ శాఖల అధికారులను కోరారు.

# గంజాయి అమ్ముతూ పట్టుబడిన ఇద్దరు యువకులు అరెస్టు

▶ వారి వద్ద 2 కిలోల 200 గ్రాముల గంజాయి స్వాధీనం



**చట్టం కోరుట్ల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ కట్లేకుంట రోడ్డు మీదుగా గంజాయి తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తన సిబ్బదితో కలిసి మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ మార్గంలో కట్లేకుంట రోడ్డుకు చేరుకునే సరికి పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు దుండగులు వారిని వెంబడించి పట్టుకొని విచారించగా యువకులు గంజాయి అమ్ముతున్నట్లు తెలిసింది మేట్ పల్లి పట్టణానికి చెందిన గోల్కొండ హరీష్ తండ్రి శంకర్, బొల్లంపల్లి అభిషేక్ విష్ణువర్ధన్ శాంతినగర్ మేట్ పల్లికి చెందిన ఇద్దరి నుండి సుమారు 2కిలోల 200 గ్రాముల గంజాయిని రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు ఈ గంజాయి విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తెలిపారు మేట్ పల్లి పట్టణానికి చెందిన వీరిద్దరూ ఒరిస్సా కు చెందిన దీపక్, సూరజ్ అనే వ్యక్తులనుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి వాటిని చిన్న చిన్న ప్యాకెట్ లు గా చేసి జగిత్యాల జిల్లా కోరుట్ల, మేట్ పల్లి, జగిత్యాల పరిసర ప్రాంతాల గ్రామాలలో అధిక ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు. వీరిపై గతంలో మేట్ పల్లి, మేడిపల్లి పోలీస్ స్టేషన్లలో గంజాయి కేసులు నమోదు అయ్యాయి నిందితులపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చెసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో పరారిలో ఉన్న మరో నిందితుడైన దీపక్ సూరజ్ లను త్వరలో పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని మేట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు తెలిపారు నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ సిబ్బంది అనిల్ కుమార్, చంద్రశేఖర్, మహేశ్వర్, భగవాన్ లను మేట్ పల్లి డిఎస్పీ రాములు నగదు బహుమతితో అభినందించారు. అనంతరం మేట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు గంజాయి సేవించిరాదని ఒకవేళ అట్టి చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సాటాపూర్ గ్రామపంచాయతీని సందర్శించిన డీఎల్పీఓ



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం సాటపూర్ గ్రామ పంచాయతీని మంగళవారం డిఎల్పిఓ నాగరాజు సందర్శించారు. డి ఎల్ పి ఓ నాగరాజు మాట్లాడుతూ మార్చి నెల పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఇంటి పన్ను వసుళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసి గ్రామ ప్రజలకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని సూచించారు. గ్రామపంచాయతీలో ఎటువంటి సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. సాటపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో డిఎల్పిఓ నాగరాజుకు గ్రామపంచాయతీ సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు ఇంటి పన్నులు వసూలు 90 శాతం వరకు పూర్తి చేశామని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫిక్ అహ్మద్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, జూనియర్ అసిస్టెంట్ అశోక్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సాటాపూర్ తై బజారుకు వేలంపాటతో ఆదాయం



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం సాటాపూర్ వారాంతపు సంతకు మంగళవారం తైబజార్ వేలంపాట నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆదాయం సమకూర్చే లక్ష్యంతో జిల్లాపంచాయతీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరక తై బజారు పాటను నిర్వహించగా ఇద్దరు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. వారాంతపు సంత కోసం ఒక కాంట్రాక్టర్ వేలం పాటలో తొమ్మిది లక్షల 43 వేల రూపాయలకు దక్కించుకున్నారు. వేలం పాటలోని దక్కించుకున్న రూపాయలలో 1/4 వంతు డబ్బులను మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జమ చేయడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరనికి ఆశించిన దాని కన్నా ఎక్కువ వేలంపాటలో గ్రామపంచాయతీకి అధిక ఆదాయం చేకూర్చడం సంతృప్తికరంగా ఉన్నదని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, జూనియర్ అసిస్టెంట్ అశోక్ రావు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల అభివృద్ధికి మొండి చేయి : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**చట్టం, హైదరాబాద్:** మంగళ వారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పద్దులపైన చర్చలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు...

- తెలంగాణలో దేవాలయ భూముల ఆక్రమణ అనేది తీవ్రమైన సమస్యగా మారిందని తెలంగాణ రాకముందు 87235 ఎకరాల దేవాదాయ భూములు ఉండేవి అన్నారు.
- తెలంగాణ వచ్చిన తరువాత 20124 ఎకరాల దేవాదాయ భూములు కబ్జాకు గురి అయితే కేవలం 1146 ఎకరాలకు మాత్రమే కేసులు నమోదు అయ్యాయని అన్నారు.
- కబ్జాకు గురి అయినా మిగితా భూముల లెక్క ప్రభుత్వం దెగ్గర ఉందా ? ఉంటె దాని పైన ఈ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు.
- వేలాది కోట్ల ఆదాయం దేవాలయాల నుండి వస్తుంటే వాటి నిర్వహణ అధ్వాన స్థితి లో ఉన్నాయని కేవలం 190 కోట్ల బడ్జెట్ తో వాటి అభివృద్ధి ఏ విదంగా సాధ్యమో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.
- దేవాలయాలు అన్ని కూడా పర్యవేక్షణలో ఉంచి వాటి కోసం ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేయాలి ఎందుకంటే గడిచిన సంవత్సర కాలం లో తెలంగాణ లో 100 పైగా హిందూ దేవాలయాలపైనా దాడులు జరిగితే ప్రభుత్వం అస్సలు ఎందుకు స్పందించలేదో స్పష్టం చేయాలన్నారు.
- ఇటీవల సికింద్రాబాద్లోని ముత్యాలమ్మ దేవాలయంలో దుర్గామాత విగ్రహం ధ్వంసం చేయబడింది, ఇది భక్తులలో ఆగ్రహాన్ని రేకెత్తించిందని. అలాగే, శంషాబాద్లోని ఎయిర్పోర్ట్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాలు ధ్వంసం చేయడం జరిగింది, ఇది స్థానికుల్లో ఉద్రిక్తతను సృష్టించింది. ఈ సంఘటనలు భక్తుల భద్రతపై ప్రశ్నార్థకంగా నిలుస్తున్నాయని వాపోయారు.
- ఇటీవల దాడులలో విగ్రహాలు ద్వాంస మైన ప్రతిగుడికి పునః ప్రతిష్టాపనకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించేలా నిధులు కేటాయించాలని అన్నారు.
- తెలంగాణ ప్రభుత్వం "హిందూ పుణ్యక్షేత్రాల యాత్ర పథకం" తీసుకురావాలి అధ్యక్షా !!
- హజ్ యాత్ర తరహాలో ప్రతి నియోగకవర్గం నుండి కనీసం 500 మంది భక్తులకు చార్ధామ్ యాత్ర (కేదార్నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి) కు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలన్నారు.
- ఇటీవల దాడులలో విగ్రహాలు ద్వాంసం అయినా ప్రతిగుడికి పునః ప్రతిష్టాపనకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు.
- ఎండోమెంట్ బడ్జెట్ను ₹1,000 కోట్లకు పెంచాలని కేరళ 'ట్రవణ్ కోర్ దేవస్వామ్ బోర్డు' మాదిరిగా తెలంగాణాలో కూడా ఒక "తెలంగాణ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ" ఏర్పాటు చేసి, ఆలయాల నుండి వచ్చే ఆదాయాన్ని పారదర్శకంగా స్థానిక అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేసారు.
- Tourism, Art & Culture Department" కు ₹1,411 కోట్లు కేటాయించారని. ఎంతో ఘన చరిత్ర కలిగిన సాంస్కృతిక , కళల ,సంప్రదాయాల ,మరియు పురాతన నిర్మాణాల అభివృద్ధికోసం మరియు పరిరక్షణ కోసం "Tourism Projects"కు ₹721 కోట్లు రూపాయలను ఈ బడ్జెట్ లో కేటాయించారు.ఇది మొత్తం బడ్జెట్లో 0.46% మాత్రమే! అన్నారు.
- ఈ బడ్జెట్ చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని "పరిహాస" రంగంగా మార్చినట్లుందని అనిపిస్తుందన్నారు.
- దేశంలో బిజెపి పాలిత అనేక రాష్ట్రాలలో పర్యాటక రంగం పై ప్రత్యేక దృష్టి సారించి కోట్ల రూపాయలను ప్రభుత్వ ఖజానాకు జమచేస్తున్నారని అన్నారు
- ప్రత్యక్షంగా వందలాది కుటుంబాలకు పరోక్షంగా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఉదాహరణకు గుజరాత్ రాష్ట్రంలో "స్టాచ్యూ ఆఫ్ యూనిటీ", "రణ్ ఆఫ్ కచ్" వంటి ప్రాజెక్టులతో ఆదాయం పెంచుకుంటున్నారని అన్నారు
- పర్యాటక రంగం కోసం బడ్జెట్ లో కేటాయించిన నిధులను చూస్తే అసలు ఈ ప్రభుత్వానికి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే ఆలోచన ఎంత మేరకు ఉందో ఇట్టే అర్థం అవుతుందని ఏద్దేవా చేసారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం మరియు మంత్రులు హెలికాప్టర్ లో టూర్లు వేసిన శ్రద్ధ రాష్ట్ర టూరిజం అభివృద్ధిలో పెట్టాలన్నారు.
- భారత పర్యాటక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఇండియా టూరిజం డేటా కంపెండియం 2024 ప్రకారం దేశీయ పర్యాటక సందర్శకుల సంఖ్య రాష్ట్రము లో గణనీయంకా పడిపోయిందన్నారు.
- దాదాపు 9 కోట్ల దేశీయ పర్యాటకులు, లక్షన్నర విదేశీ పర్యాటకులు వస్తున్నప్పడికి వారికీ సరైనటు వంటి వసతులు లేకపోవడం వల్ల వాళ్ళు త్వరగా తిరిగి వెళ్లిపోతున్నారు
- 2/3 రోజులు ఉండే వసతులు కల్పించినట్టు అయితే పర్యాటక రంగం ఇంకా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఉదాహరణకు కుంటాల వాటర్ ఫాల్స్ తీసుకంటే అక్కడే పర్యాటకులు ఉండేందుకు ఎలాంటి వసతులు లేవు అన్నారు.
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో టూరిజం పాలసీ లేకపోవడం బాధాకరం అని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నూతన టూరిజం పాలసీ ని స్వాగతిస్తున్నాం కానీ దాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలనీ డిమాండ్ చేసారు
- టూరిజం 2025 30 పాలసీలో రాష్ట్రము లోని ముఖ్యంగా 27 పర్యాటక ప్రాంతాలను గుర్తించారు మరియు వాటిని అభివృద్ధి చేస్తాము అంటున్నారు 775 కోట్ల బడ్జెట్ తో 27 ప్రాతాల అభివృద్ధి సాధ్యమా అని ప్రశ్నించారు.
- పాలసీలో పేర్కొన్న విధంగా వచ్చే 5 ఏళ్లలో 15000 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షింస్తాం అని అంటే ప్రతి ఏటా 3000 కోట్లు ఒక వెల నిర్దిష్ట సమయంలో పెట్టుబడులు ఆకర్షించలేకపోతే ప్రభుత్వం దగ్గర ఉన్న ఆల్ట్రనేటివ్ ఎం ఉంది ? ప్రభుత్వమే ఆ నిధులు సమకూరుస్తుందా ? సమాధానం చెప్పాలన్నారు.
- కేవలం ప్రాంతాల పేర్లు & స్థలాలు చెప్పారు కానీ పాలసీ లో వాటిని ఏ రకంగా అభివృద్ధి చేస్తారో సరైన DPR లేదన్నారు.
- ప్రభుత్వం పాలసీ లో పేర్కొన్న 27 ప్రాంతాలతో పాటు మా ఇందూరు అర్బన్ లో ఉన్నటువంటి ఖిల్లా రామాలయాన్ని కూడా అందులో చేర్చి అభివృద్ధి చేయాలన్నారు.
- గుజరాత్ లాగా ఇక్కడ కూడా "తెలంగాణ టూరిజం అభివృద్ధి బోర్డ్" ఏర్పాటు చేయండం ద్వారా పర్యటక రంగంలో మెరుగైన ఫలితాలు రాబటవచ్చు తెలియజేసారు.

**కలతప్పిన కళా సంస్కృతి :**

- తెలంగాణలో సాంస్కృతిక కళలు నిరాదరణకు గురి అవుతున్నాయని అన్నారు.
- నిజానికి తెలంగాణలో ఒకప్పుడు 160కి పైగా జానపద, కళారూపాలు ఉండేవి, అందులో చాలా వరకు అంతరించి పోతున్నాయని వాటిని కాపాడే బాధ్యత తెలంగాణ ప్రజా ప్రతినిధులుగా అందరి పైన బాధ్యత ఉందన్నారు.
- దీనికి సంమంధించి ఒక నూతన సాంస్కృతిక పాలసీ ని ప్రభుత్వం తీసుకురావాలని అన్నారు.
- కళా ప్రదర్శనలకు ప్రతి జిల్లాలో ఒక వేదికను ఏర్పాటు చేయాలని, హైదరాబాద్లోని రవీంద్ర భారతి లాగే ప్రతి జిల్లాలో మినీ రవీంద్రభారతిలను ఏర్పాటు చేయాలని కోరారు.
- ముఖ్యంగా ఇటీవల జరిగిన ఒక సంఘటన అధ్యక్షా నన్ను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.
- స్టేషనఘన్పూర్ మండలంలోని శివునిపల్లిలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో తెలంగాణ ఉద్యమ కళాకారులు నిరసన తెలుపగా దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు వారి వద్ద ఉన్న ఫ్లెక్సీని లాగేశారని
- సీఎం ప్రసంగం అనంతరం ఉద్యమ కళాకారులు తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని నెట్టేశారని వారిని సభావేదిక నుంచి మహిళాపోలీసులు బలవంతంగా బయటకు తీసుకువచ్చారన్నారు
- తెలంగాణ రాష్ట్రము కోసం పాటలు, ధూంధాంలతో ఉద్యమించినా అందరు కళాకారులకు ఉద్యోగ ఉపాధి పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేసారు.
- అలాగే గతంలో మంత్రి జూపల్లి అర్హులైన కళాకారులందరికీ దివ్యాంగులతో సమానంగా రూ.6 వేల చొప్పున పెన్షన్ ఇచ్చే అంశాన్ని సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

**దేశం మనదే ...తేజం మనదే ...**

- ఎగురుతున్న జండా మనదే ..... పాట పాడి , జై సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న నేరేడుకొమ్మ శ్రీనివాస్ ... తెలుగువారి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన బతుకమ్మ పాటను హాలీవుడ్ చిత్రము "ది ఇండియన్ పోస్ట్ మాన్" (The Indian Postman ) లో పాడిన అమర గాయకుడు జై శ్రీనివాస్ కరోనాతో మరణిస్తే, అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు ఈ రోజు వారీ కుటుంబం రోడ్డున పడిందని అలాంటి కళాకారులెందరో తెలంగాణా లో ఉన్నారని వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసారు

**క్రీడారంగంపై పట్టింపేది :**

- గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ లో స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ కి 100 కోట్ల బడ్జెట్ పెంచిన కానీ ఆ నిధులు సరిపోవు అన్నారు
- కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని దేశం లోని యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహిస్తూ ఫిట్ ఇండియా ను సాధించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న క్రమంలో మన తెలంగాణ రాష్ట్రము వెనకబడి ఉందన్నారు.
- హైదరాబాద్ లోని Hakimpet లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రం లో ఒక మినీ స్టేడియం కూడా నిర్మిస్తే బాగుంటుందన్నారు
- హైదరాబాద్ కు చెందిన బ్యాడ్మింటన్ స్టార్ పుల్లెల గోపీచంద్ మరియు పి.వి. సింధు, షూటింగ్లో ఈషా సింగ్, క్రికెట్లో మహ్మద్ సిరాజ్ వంటి వారు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు
- ప్రతిభ ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై సరైన దృష్టి పెట్టడం లేదని 202526 బడ్జెట్లో క్రీడల అభివృద్ధికి ₹500 కోట్లు కేటాయించబడినట్లు ప్రకటించబడింది అన్నారు
- జాతీయ అంతర్జాతీయ అవార్డులతో పాటు అర్జున అవార్డులు మరియు బంగారు పథకాలు అందుకున్న ఎండల సౌందర్య, హుసముద్దీన్ మహ్మద్, నీకత్ జారీన్ కె ఆనంద్ వంటి అనేక క్రీడాకారులు మా ఇందూరు జిల్లా కు చెందిన వారు ఉన్నారని అన్నారు.
- ఇందూరు నగరంలోని 6 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఉన్నటువంటి పాత కలెక్టరేట్ స్థలము మరియు అనుకోని ఉన్న గ్రౌండ్ ను మినీ స్టేడియం (Mini Stadium) గా నిర్మించాలన్నారు.
- అలాగే పాత ఇరిగేషన్ భవనం యొక్క 2 ఎకరాల స్థలంలో ఇన్డోర్ స్టేడియం (Indoor Stadium) నిర్మించాలన్నారు
- అదే విదంగా 30 సంవత్సరాల క్రితం 15 ఎకరాలలో ఏర్పాటు చేసిన రాజారామ్ స్టేడియం లో ఇప్పుడివరకు ఎటువంటి సౌకర్యాలు లేక నిరాదరణకు గురి అయిందని రాజారామ్ స్టేడియం ను వెంటనే పూర్తి స్థాయి క్రికెట్ స్టేడియం గా అభివృద్ధి చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.
- దేశానికి, రాష్ట్రానికి గొప్ప పేరు తెచ్చేందుకు ఇందూరు బిడ్డలు సిద్ధంగా ఉన్నారని కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం సరైన వసతులు లేక ఫుల్ టైం కొచ్చేస్ లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు
- గతంలో మంత్రికి పలు మార్లు విన్నవించినట్లుగా ఈ బడ్జెట్ లో అయినా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు.



**విద్యను సర్వనాశనం చేసిండ్రు :**

- గత ప్రభుత్వ హయంలో విద్యను సర్వ నాశనం చేసిండ్రు అన్నారు దాదాపు 20 వేల బడులు మూతపడ్డాయన్నారు
- మమ్మల్ని గెలిపిస్తే బడ్జెట్లో 15 శాతం నిధులను కేటాయిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఈ రోజు అధికారం వచ్చాక బడ్జెట్లో విద్యకు 7.9 శాతం నిధులనే కేటాయించింది.
- స్వయంగా ముఖ్య మంత్రి చూస్తున్న విద్యా శాఖా కు కాంగ్రెస్ హామీ ప్రకారం 15 శాతం నిధులు లేవు అన్నారు.
- ఎన్నికల్లో హామీ ప్రకారం విద్య శాఖకు 15 శాతం అంటే సుమారు 45 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించాలని డిమాండ్ చేసారు ప్రస్తుత బడ్జెట్ లో కేవలం 7.9 శాతం నిధులు మాత్రమే కేటాయించారు అన్నారు.
- మన దగ్గర 1,023 రెసిడెన్షియల్ స్కూళ్లలో 662కి సొంత భవనాలు లేవని ఆర్థిక మంత్రి గారే చెప్పారని ఈ సమస్యను పరిష్కరించే కార్యాచరణ ఎక్కడ? అని ప్రశ్నించారు.
- "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" అని గొప్పగా చెప్పారు...కానీ దానికి కేటాయింపు ఎంతో స్పష్టంగా చెప్పలేదు. అంతేకాకుండా రాష్ట్రం లో వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని అందులోనే విద్యార్థులకు తరగతుల నిర్వహణ జరుగుతుందని ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి.
- అలాగే విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా ఏమైందని ప్రశ్నించారు, ఓవైపు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా మరోవైపు భరోసా కార్డు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు ఆడుతుందని మండిపడ్డారు.

**ప్రభుత్వ గురుకులాల్లో పెరుగుతున్న ఫుడ్ పాయిజన్ కేసులు :**

- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 38 రెసిడెన్షియల్ స్కూళ్లలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అనారోగ్యానికి గురి అయ్యారన్నారు
- రాష్ట్రంలో వరుసగా జరుగుతున్నటువంటి ఈ దుర్ఘటనలతో తల్లిదండ్రులు తమ పిల్లలను వసతిగృహాలకు పంపేందుకు భయపడుతున్నారని గురుకులాల్లో చదివే పిల్లల తల్లిదండ్రులుకు సమాధానం చెప్పాలన్నారు.

**ఎక్సైజ్ శాఖలో ఇష్టారాజ్యం :**

- తెలంగాణను మత్తు పదార్థాల అడ్డాగా మారిందని రోజుకు 7080 వరకు నమోదవుతున్నాయని పేర్కొన్నారు.
- గత పదేళ్లలో మద్యం షాపుల సంఖ్య రెట్టింపు అయ్యాయని అన్నారు.
- గుడికి, బడికి 500 మీటర్ల పరిధిలో మద్యం షాపులు ఉండకూడదు అనేది నిబంధనను కఠినంగా అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.
- దేవుళ్ళ పేర్లతో వైన్ షాపులకు బార్లకు పేర్లు పెట్టకుండా ఉండే విధంగా చట్టం తీసుకురావాలి.

# ధాన్యం కొనుగోళ్ళకు ఏర్పాట్లు పూర్తి ..




▶ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** రబీ సీజన్ లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు కొనుగోలు కేంద్రాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం నందు బుధవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రానున్న యాసంగి సీజన్ లో 26 వేల ఎకరాల వరి పంట సాగు చేసినందున సుమారుగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు 5.63 టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. ధాన్యం వచ్చిన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచనలు చేశారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రం లో రైతులకు త్రాగునీరు, ఓఅర్ ఎస్ ప్యాకేట్స్, ఎండా తీవ్రతకు తగిన టెంట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సరిపడా తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్స్ అందజేయాలని కోరారు.జిల్లాకు కేటాయించిన ప్యాడి క్లినర్స్ ను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుండి సేకరించిన Qర్యానికి క్వింటాలు కు కనీస మద్దతు ధర గ్రేడ్ఏ నికి గాను రూ.2,320/, కామన్ రకానికి రూ.2,300/ మరియు సన్న రకం వడ్లకు చెల్లించాల్సిన 500/బోనస్ కొరకు రైతులు తమ ధాన్యం వివరములను ట్యాబ్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని 24 గంటలలో వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వి. విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**పెద్దకర్మ**



కీ॥శే॥ డా॥ బొద్దుల శ్రీకాంత్
జననం : 29-11-1992
మరణం : 21-03-2025

కీ॥శే॥ డా॥ బొద్దుల శ్రీకాంత్ గారు తేది: 21-03-2025 శుక్రవారం రోజున స్వర్గస్తులైనారు. వారి

**పెద్దకర్మ**

తేది: 26-03-2025 బుధవారము రోజున సా॥ 5-00 గం॥లకు జరుపబడును. కావున తెలియపర్చడమైనది.

కార్యస్థలం :
**పద్మశాలి సంఘం**
గ్రా॥ మం॥ మోస్రా, జి॥ నిజామాబాద్.

**నోట్ :** ఇదే కార్డుగా భావించి రాగలరు.

| | |
|---|---|
| భార్య | : బొద్దుల పూజిత |
| అమ్మ-నాన్న | : శ్రీమతి& శ్రీ బొద్దుల లక్ష్మి-భూమయ్య |
| అన్న-వదిన | : శ్రీమతి& శ్రీ బొద్దుల సంయుక్త-రాజశేఖర్ |
| అక్కలు- బావలు | : శ్రీమతి& శ్రీ మోతుక్మారి నాగమణి-చంద్రశేఖర్ |
| | శ్రీమతి& శ్రీ ద్రౌపది మేఘన - శేఖర్ |
| కోడల్లు, అల్లుల్లు | : మోతుక్మారి మృదుల, ద్రౌపది షణ్ముఖ్‌రాజ్, చేతన్‌ప్రకాష్ |
| కూతుల్లు | : బొద్దుల లక్ష్మిమహతి, బొద్దుల మహిక |

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
26.03.2025


# లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య





**చట్టం/హనుమకొండ;** లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీ సర్కిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్ లోని విద్యార్థుల డార్మెట్రీ, లైబ్రరీ, డైనింగ్ హాల్, వంట గది కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75 రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆమె అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగాల సాధన 3, 6 నెలలలో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియగా సిద్ధమయి ఉండాలన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన రెండవ, మూడవ సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీ సర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్‌లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. శిక్షణ కేంద్రం నుండి తమ తమ ఇండ్లకు వెళ్లినప్పటికి బ్యాచ్‌లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అప్‌డేట్ సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. మానసికంగా దృఢంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని ఆమె తెలిపారు. శిక్షణా కేంద్రంలో ఇంకా కావలసిన వసతులును సమకూర్చడం జరుగుతుందని, వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధి విధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు.

అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిటిడిఓ ప్రేమకళా, ఏసీఎం సారయ్య దొర, ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ప్రిన్సిపల్ లింగాల శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎసిపి



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం నీలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ విజయబాబు, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలను సందర్శించారు. ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్భయంగా ఒత్తిడికి గురి కాకుండా పదో తరగతి పరీక్షలలో అధిక మార్కులు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నీల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సిఐ విజయబాబులకు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇల్తెపు శంకర్, ఉపాధ్యాయులు ఆనంద్, ప్రవీణ్, ఖాజా, సిరాజిద్దిన్, ఉమేష్, అనిల్, గంగాధర్, లావణ్య , లక్ష్మి, సుధా, పద్మ, తదితరులు ఉన్నారు.

## నీలాలో ఘనంగా హిందూ వాహిని జెండా ఆవిష్కరణ



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం నీల గ్రామంలో మంగళవారం హిందు వాహిని జెండాను పిట్ల కృష్ణ మహారాజ్ సీతారామ త్యాగి అయోధ్య, ఘనంగా ఆవిష్కరించారు. హిందు వాహిని కార్యక్రమాన్ని పూర్వికులు పూర్వం కాలం నుండి తరతరాలుగా జరుపుకుంటారని గుర్తు చేశారు. పిట్ల కృష్ణ మహారాజ్, సీతారామ త్యాగి అయోధ్య మాట్లాడుతూ హిందూ వాహిని జెండాకు అనేక సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న జెండాను ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని కార్యకర్తలు , హనుమాన్ స్వాములు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా, మహాజనసభ



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో మహా జనసభ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం చైర్మన్ గోవర్ధన్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి వారికి రుణమాఫీ అందించడంలో ముందు ఉన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన చైర్మన్ గోవర్ధన్ ఇందల్వాయి సొసైటీలో సకాలంలో రుణమాఫీ చేయించిన డాక్టర్ భూపతి రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా రుణమాఫీ కాని వారికి కూడా అందేటట్టు చూస్తామని చైర్మన్ అన్నారు. అనంతరం చైర్మన్ మా పదవీకాలం పొడిగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల లాస్ట్ వరకు వడ్ల కంట చాలు చేస్తామని ఆయన అన్నారు. రైతులు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా సకాలంలో వారికి సేవలు అందించి వారికి తోడు పడతామని అన్నారు. మహాజన సభ సమావేశం రైతులకు సిబ్బందికి డైరెక్టర్లకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశాభివృద్ధి సాధ్యం



**చట్టం నవీపేట్ :** ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎన్నిక జిల్లా కన్వీనర్ ఆశన్న అన్నారు. మంగళవారం నవీపేట్ మండలంలోని హనుమాన్ ఫారం వద్ద ఉన్న ఎస్ వి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ ఆశన్న, రామ్ చందర్, వంశీ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఆశాన్న మాట్లాడుతూ జెమిలి ఎలక్షన్ నేటి దేశ భవిష్యత్తు కోసం ఎంతో అవసరం అని దేశంలో అనేకసార్లు ఎలక్షన్ల సందర్భంగా ఖర్చు అవుతున్న సొమ్మును వృధా కాకుండా దేశ ప్రజల ఉపయోగపడుతుందని అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి నవీపేట్ మండల అధ్యక్షులుద్యాగ సరీన్, కో కన్వీనర్ భూషణ్, బిజీవైఎం నాయకులు శ్రీకాంత్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్, రాము, రాజశేఖర్, భోజన్న, కోరే గంగాధర్, సాయిలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రా ఇన్చార్జులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు రూ.18,000/లు ఫిక్సిడ్ వేతనం కల్పించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్
- ఆశాలు రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం..




**చట్టం న్యూస్ జహీరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000/ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని అర్హులైన వారికి ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించి ఈఎస్ఐ, పిఎఫ్ కూడా కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నిన్న ఛలో హైదరాబాద్ లో ప్రభుత్వ నిర్బంధం, అరెస్ట్ లకు నిరసనగా మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు రోడ్ పై రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని, ఉద్యమాలను అరెస్టులు, కేసుల తో పరిష్కారం చేద్దామని చూడటం అవివేకమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నందమ్మ, శ్యామల, శోభ, కవిత కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వి అనిల్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**చట్టం ప్రతినిధి కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వి అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేట్ పల్లి పట్టణ ప్రజలకు అయన కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు: శాంతి భద్రతల పరిరక్షణ: మేట్ పల్లిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని అయన విజ్ఞప్తి చేశారు. ఏదైనా అనుమానస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. రోడ్డు భద్రత: రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ముక్యంగా యువకులు అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని కోరారు.సైబర్ నేరాలు: సైబర్ నేరలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆన్లైన్ మోసలకు గురికాకుండా వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు. మహిళా భద్రత: మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అయన తెలిపారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే పోలీసుల మీ దగ్గరికి చేరుకుంటారు. ప్రజా సహకారం: ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనని సప్రదించవచ్చని అయన తెలియజేశారు. ప్రజల సహకారంతో మేట్ పల్లి లో శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అయన హామీ ఇచ్చారు. కఠిన చర్యలు: శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తామని అయన హెచ్చరించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అయన తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మేట్ పల్లి వి అనిల్ కుమార్ మేట్ పల్లి, సర్కిల్ లోని ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ప్రజలకు తెలియజేశారు.

## భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం అందజేత



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పారిశ్రామిక పార్క్ కు భూములను ఇచ్చేందుకు సమ్మతి తెలిపిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళ వారము కలెక్టరేట్ సమావేశం హాలు నందు జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన దుద్యాల మండలం హాకీం పెట కు సంబంధించి 114 మంది రైతులతో సంప్రదింపులు కార్యక్రమము నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హకీం పెట్ గ్రామం లో మొత్తం పట్టా భూమి 146 .34 గుంటల భూమి ఉందని, స్వచ్చందంగా ముందుకు వచ్చిన రైతులతో అగ్రిమెంటు తీసుకొని ముందుకు వేళతామన్నారు. జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ నిర్ణయం ప్రకారము అవార్డు, చెక్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందన్నారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే విడత లో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల మండలం తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను, దేశభక్తులను ,విస్మరిస్తున్నారు




**చట్టం ధర్పల్లి. ;**బిజెపి 10 సంవత్సరాల పాలనలో స్వతంత్ర సమరయోధులు దేశభక్తులైన గాంధీ ,బాబాసాహెబ్ అంబేద్కర్, నెహ్రు ,తదితర మహనీయుల పేర్లు ఉచ్చరణకే, నోచుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇంచార్జ్ నరేందర్ గౌడ్ , కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ధర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ,అభియాన్ సన్నాహక సమావేశానికి నరేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. స్వాతంత్ర సమరంలో జైలుపాలై దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్ములను మరిచిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. లోక్సభ అసెంబ్లీ ఎన్నికల్లో తమ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు బీసీ కులగలను ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించింది తమ పార్టీయే అని ఆయన గుర్తు చేశారు.....పనిచేసేవారిని పార్టీ గుర్తిస్తుంది.

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ప్రతి నాయకున్ని, కార్యకర్తలను,అధిష్టానం గుర్తిస్తుందని ,ధర్పల్లి మండలం పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్ పునరుద్ఘాటించారు. మంగళవారం జరిగిన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా పథకాలతో దూసుకెళుతుందని, పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా కార్యకర్తలు చొరవ చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి ,నరేందర్ రెడ్డి నాయకులు సిహెచ్. నరసయ్య, ఎం. గంగారెడ్డి, పి, సుభాష్, సిహెచ్, శ్రీనివాస్, సురేందర్ గౌడ్, అమీద్, బొక్కల బాలయ్య, మండల నాయకులు కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురు పట్టుబడినట్లు నవిపేట్ ఎస్సై వినయ్ తెలిపారు. వారిని మంగళవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం నవీపేట్ గ్రామానికి చెందిన ఆసాడి విజయ్ కుమార్(37) కురెండు రోజులు జైలు శిక్ష, మిగతా నలుగురికి 2000 రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు.

## ధర్మపురి పట్టణ శివారులో డంప్ యాడ్ ఏర్పాటు చేయాలి

- పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ వాహిణి గా పేరుపొందిన మహా పుణ్యక్షేత్రం ధర్మపురి మున్సిపల్ పరిధిలో డంప్ యాడ్ లేకపోవడం చాలా బాధాకరం, డంపు యాడ్ లేకపోవడం వలన ఎక్కడపడితే అక్కడ చెత్తచేదారాలతో పట్టణ ప్రజలకు దూరప్రాంతాలనుండి వచ్చే పోయే భక్తులకు చాలా ఇబ్బదులకు గురవుతున్నారు కాబట్టి ప్రజల ఇబ్బదులను దృష్టిలో ఉంచుకొని ధర్మపురి పట్టణ ప్రజల తరపున ధర్మపురి పుణ్యక్షేత్రానికి వచ్చి పోయే భక్తుల తరపున ధర్మపురి బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి పుణ్యక్షేత్రానికి అనేకమంది భక్తులు యాత్రికులు వస్తుంటారు వెళ్తుంటారు అలాగే అభివృద్ధి చెందుతున్న ధర్మపురి పట్టణం లో సేకరించిన చెత్తని ఒకచోట చేర్చే స్థలము డంప్ యార్డ్ లేకపోవడం బాధాకరం స్వచ్ఛభారత్ పేరుతో పర్యావరణ పరిరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం అనేకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తుంటే మన ధర్మపురి పట్టణంలో కనీసం డంప్ యాడ్ లేకపోవడం బాధాకరం, సేకరించిన చెత్త నిర్వహణ ద్వారా అనేక మున్సిపాలిటీలు ఆదాయాన్ని కూడా సమాకుర్చుకుంటున్నాయి చెత్త నిర్వహణ లేకపోవడం ఇష్టా రీతిన ఎక్కడపడితే అక్కడ పడవేస్తూ ధర్మపురి పట్టణాన్ని దుర్గంధపురి పట్టణంగా చేస్తున్నారు పుణ్యక్షేత్రానికి వచ్చే దారులన్నీ ఆహ్లాదభరితంగా, శోభయామానంగా, భక్తి పారావశ్యాన్ని నింపే విధంగా ఉండాలి, కాని దుర్గంధాన్ని వెదజల్లుతూ, వాతావరణాన్ని కలుషితం చేస్తూ పర్యావరణానికి హని చేస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని, పట్టణ పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని డంపు యాడ్ ఏర్పాటు చేసి, దాని నిర్వహణను కూడా చెయ్యాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, అసెంబ్లీ కోకన్వీనర్ బండారి లక్ష్మణ్, బెజ్జరపు లవన్ కుమార్, నలుమాసు వైకుంఠం, తిరుమందాస్ సత్యనారాయణ, దీవిటి శ్రీధర్, మండలోజు సూరజ్, బాకీ అనిల్, కాశెట్టి హరీష్, పిల్లర్ల సురేందర్, రాయల్ల రవికుమార్ సిందే, పాత నాగరాజు, ధర్మపురి పట్టణంలోని 4,12 డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత చొరువతో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**చట్టం నవీపేట్:** ఉమ్మడి నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవతో లబ్ధిదారుడికి సీఎం సహాయనిధి చెక్కును మంగళవారం సొసైటీ చైర్మన్ మగ్గని హనుమాండ్లు అందజేశారు. నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామానికి చెందిన బుర్ర రాములు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నాడు. హాస్పిటల్ లో అయినా ఖర్చుల నిమిత్తం సి.ఎం సహాయ నిధి కోసం నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్యాలయంలో అప్లై చేయగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీఎం సహాయనిధి చెక్కును మంజూరు చేయించారు. ఎమ్మెల్సీ కవిత కార్యాలయం ద్వారా అందుకున్న చెక్కును ఎమ్మెల్సీ కవిత ఆదేశానుసారం బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాండ్లు బాధితుడికి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరియు సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాండ్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజలను దోచుకుంటున్న మెడికల్ షాపు యజమానులు..!

- నిషేధిత మందులు అంటగడుతున్న వైనం
- వందల నుంచి వెయ్యిలో దోపిడీ
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ నియోజకవర్గంలో, ముఖ్యంగా జహీరాబాద్ పట్టణంలో మెడికల్ షాపుల నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. వ్యాపారం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నాణ్యతలేని మందులను విక్రయిస్తూ అధిక లాభాలను ఆర్జించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనిపై జిల్లా డ్రగీ అధికారులు పట్టించుకునే స్థితిలో లేరు. నిర్లక్ష్య ధోరణితో అనేక మెడికల్ షాపులు నిబంధనలను అతిక్రమించి నిషేధిత మందులు సైతం విక్రయిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం నిషేధించిన మందులు, అబార్షన్ కిట్ లు గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారు. మెడికల్ షాపుల నిర్వహణ పూర్తిగా వాణిజ్యపరంగా మారింది. ప్రజల ఆరోగ్యాన్ని పక్కనపెట్టి, ఏది ఎక్కువ లాభం తెస్తుందో ఆ మందులను రోగులకు అందిస్తున్నారు. ఏది అందుబాటులో ఉంటే అది ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. నిషేధిత మందులు సైతం గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ సంబందిత అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జహీరాబాద్ లో కొన్ని ఏజెన్సీలు కూడా నిలువు దోపిడి చేస్తున్నారు. జిల్లాలో డ్రగ్ ఇన్స్ పెక్టర్ ఉన్నా, మెడికల్ షాపులను తనిఖీ చేసిన దాఖలాలు కని పించడం లేదు. తనిఖీలకు భయపడాల్సిన మెడికల్ షాపుల యజమానులు ఇప్పుడు మరింత రెచ్చిపోతున్నారు. మందుల సరఫరాలో పారదర్శకత లేక పోవడం, నాణ్యత లేని ఔషధాలను విక్రయించడాన్ని నియంత్రించాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది ప్రజలు వాపోతున్నారు.

## నీలలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ స్వాముల శోభయాత్ర



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం నీల గ్రామంలో మండల పరిధిలోని హనుమాన్ స్వాములు మంగళవారం హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో మహాబీక్ష కార్యక్రమానికి విచ్చేస్తున్న హనుమాన్ స్వాములకు మహిళామూర్తులు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో స్వాగతం పలికారు. హనుమాన్ స్వాములు భజనలతో, నృత్యాలతో, శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే నినాదంతో శోభయాత్రను ఘనంగానిర్వహించారు. హనుమాన్ స్వాములు శోభయాత్ర తోహనుమాన్ మందిర్ చేరుకొని గణపతి గౌరమ్మ అభిషేకం, శ్రీరాముల వారి అభిషేకం, ఆంజనేయ స్వామి అభిషేకం, 21సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామీజీల ప్రవచనాలు, చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిట్ల కృష్ణ మహారాజ్, సీతారామ త్యాగ అయోధ్య, రెంజల్ మండల హనుమాన్ స్వాములు, మహిళామూర్తులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష



**చట్టం ధర్పల్లి.;** ధర్పల్లి మండల కేంద్రంలో ఈనెల 21న ఎస్సై రామకృష్ణ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా ,బీరప్ప తండా కు చెందిన ధారావత్ రఘు అనే వ్యక్తి మద్యం సేవించి బైకుపై వస్తుండగా, అతన్ని పరీక్షించగా 204 మిల్లీగ్రాముల మద్యం సేవించినట్లు నిర్ధారణ జరిగిందని తెలిపారు. రఘును మంగళవారం మెజిస్ట్రేట్ ముందు హాజరపరచగా అతనికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించగా, అతన్ని జైలుకు తరలించామన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మండల అధ్యక్షుడు



**చట్టం ఎల్లారెడ్డి :** ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో NREGS నిధుల నుండి ఐదు లక్షల విలువగల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి "5 లక్షలు కళ్యాణి గ్రామం కొరకు, గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ పనులు చేపట్టడం జరిగిందని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ సూచించారన్నారు.ఈ సందర్భంగా కళ్యాణి గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి గ్రామ అధ్యక్షులు సూడ సంజీవులు, మాజీ జెడ్పిటిసి సామెల్, మైదపు శ్రీనివాసులు, గ్రామ సీనియర్ నాయకులు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో తెలంగాణ యూనివర్సిటీ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ K. అశోక్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి మరియు రెండు ప్రోగ్రాం ఆఫీసర్స్ అవగాహన సదస్సును ఈరోజు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, మన రాష్ట్రంలో సుమారు 1,50,000 మంది ఎయిడ్స్ వ్యాధి బారిన పడ్డారని, ఎక్కువగా 15 నుండి 25 సంవత్సరాల వయసుగల వారు ఉన్నారని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డాక్టర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై అవగాహనన కల్పించి, గ్రామాలలో చైతన్య పరచాలని వాలంటీర్స్ ని సూచించారు. ఉపన్యాస,వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లు డాక్టర్ జి. వెంకటేశం, సంజీవరెడ్డి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జి రమేష్ బాబు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మదన్మోహన్



**చట్టం ఎల్లారెడ్డి;** నాగిరెడ్డి పేట్ మండలం వదలపర్తి గ్రామస్థులు గత కొన్ని ఏళ్లుగా రోడ్డు మార్గం సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని గత పాలకుల వద్ద ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎటువంటి ఫలితం రాలేదన్నారని, తాను ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే వదలపర్తి గ్రామ రోడ్డు సమస్య కొరకు కృషి చేస్తాను అని గ్రామస్థులకు మదన్మోహన్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం మదన్ మోహన్ వదలపర్తి గ్రామస్థుల సమస్యను గుర్తించి, MGNREGS నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేశారు. రోడ్డు పనులు కూడా ప్రారంభం కావడంతో వదలపర్తి గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేరనున్నందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ "అభివృద్ధి ప్రదాత జనహృదయ విజేత" అంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** ఉమ్మడి నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎదురుగుట్ల సంపత్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లా పిట్లం వద్ద తన అనుచరులతో ఆయన స్వాగతం పలికి పూలమాల తో సన్మానం చేయడం జరిగింది. అనంతరం పిట్లం నుండి బాన్సువాడ వరకు వాహనాలతో ర్యాలీగా వెళ్లారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ యువ నాయకులు



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుందను మున్సిపాలిటీగా ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు యోగేష్ బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ రమేష్ సెట్ కార్, ,శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కృషితో జుక్కల్ నియోజకవర్గంలో బిచ్కుంద మున్సిపాలిటీగా ఏర్పడడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు, ఈ కార్యక్రమంలో సాయిబాబా సెట్ కార్, బండయప్ప పటేల్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీనిధి బకాయిలు త్వరగా వసూలు చేయండి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్ణీత గడువులోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు, ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకి వివాహిత ఆత్మహత్య



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్ర సమీపాన పుణ్య నది గోదావరిలో సోమవారం రాత్రి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు బాసర ఎస్సై గణేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు బంధువులు పోలీసుల కథనం మేరకు నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కేంద్రానికి చెందిన అనురాధ (32) కుటుంబ కలహాలంతో విరక్తి చెంది గోదావరి నది పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బంధువుల వివరాల ప్రకారం సింగి అనురాధ నిర్మల్ జిల్లా ముధోల్ మండలం అష్టా 15 సంవత్సరాల క్రితం రెంజల్ గ్రామానికి సాయన్న అనే వ్యక్తికి వివాహం చేయగా ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఈ నేపథ్యంలో భర్త సాయన్న నిత్యం మద్యం సేవించి భార్యతో గొడవపడేవారు ఈ నేపథ్యంలో మతి స్థితిలో లేని అనురాధ కుటుంబ కలహాలతో బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు వారి బంధువులు తెలిపారు గత రెండు రోజుల నుండి వారి బంధువులు అనురాధను గాలింపు చర్యలు కొనసాగించగా బాసర నది రెండవ ఘాటు వద్ద మెట్లపై ఆధార్ కార్డు చెప్పులు పర్సు ఉంచడంతో గుర్తించి నేరుగా బాసర పోలీస్ స్టేషన్ను ఫిర్యాదు చేయగా బాసర పోలీసులు గాలింపు చర్యలు కొనసాగించి శవాన్ని వీరికి తీసి పోస్టుమార్టం నిమిత్తం వారి బంధువులకు అప్పగించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాసర ఎస్సై గణేష్ తెలిపారు.

# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలి

- **చట్టబద్ధంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది**
- **పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**




**చట్టం రామగుండం కమిషనరేట్:** నెలవారి సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ,ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ షీట్ కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. సిపి మాట్లాడుతూ ... ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, ఎస్సి, ఎస్టి కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘువేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు చిత్రపటానికి పాలాభిషేకం..




**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం బిచ్కుంద ను మున్సిపాలిటీగా ప్రకట చేసినందుకు బిచ్కుంద మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్పల్లి సంతోష్ ,బిచ్కుంద మున్నూరు కాపు టౌన్ అధ్యక్షుడు సాయిని అశోక్, మరియు సోపాన్ సార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా సోపాన్ సార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో జుక్కల్ నియోజకవర్గం లో బిచ్కుంద మున్సిపాలిటీగా ఏర్పడటం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని జుక్కల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగనాథ్ బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, పండరి, హాజీ బాలాజ్, తుకారం, హనుమంతరావు దేశాయ్, బాలకృష్ణ, అరవింద్ సార్, సాయిని బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేదల గుడిసెలను తొలగిస్తున్న అటవీ అధికారులు



**చట్టం, ఖానాపూర్:** అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఇబ్బంది పెట్టవద్దని చెబుతూ ఉంటే ఖానాపూర్ ఫారెస్ట్ అధికారులు ఒక పేద గుడిసెను తొలగించడం ఏమిటి అని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నిర్మల్ జిల్లా కార్యదర్శి జే.రాజు ప్రశ్నించారు. కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం కి రెండు రోజులుగా చేస్తున్న ధర్నాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2005 అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని, దేశవ్యాప్తంగా అటవీ భూములు సాగు చేస్తున్న పేద ప్రజలందరికీ హక్కులు కల్పించామని, పేద ప్రజల జోలికి వెళ్లొద్దని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క చెబుతుంటే స్థానిక ఫారెస్ట్ అధికారులు మాత్రం పేద ప్రజల గుడిసెలు కూల్చడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. తరాలుగా అటవీ భూమిలో 40 కుటుంబాలు జీవిస్తూ ఉంటే, ఒక్క కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని గుడిసెను కూల్చడం దారుణమని అన్నారు. ఇది భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాలరాయడమేనని గుర్తు చేశారు. కలెక్టర్ ఈ సమస్యను పరిష్కారం చేసే వరకు, రోడ్డుమీద పడేసిన గోనే స్వామి, గోనె మల్లేశ్వరి కుటుంబాలు కలెక్టర్ కార్యాలయం ముందే తమ జీవితాన్ని కొనసాగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు గోనెస్వామి, గోనె మల్లీశ్వరి, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సునారికారి రాజేష్, జిల్లా నాయకులు గోపి నరసయ్య, డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, గూట్ల ప్రసాద్,శేఖర్, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ లో కలుస్తున్నమూడు గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ



- **మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మల్లికార్జున అప్ప....**

**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మున్సిపాలిటీలో గోపనపల్లి, కందరపల్లి, దౌల్తాపూర్ గ్రామాలను కలిపిన విషయం విధితమే .అయాగ్రామ ల యొక్క అభివృద్ధికి జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక శ్రద్ధ వహించి,ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడతారని, ఎవరు కంగారు పడవలసిన అవసరం లేదని, ఆ గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున అప్ప అన్నారు .ఇంకా ఏవైనా అనుమానాలు గనక ఉంటే శాసనసభ్యులతో నేరుగా మాట్లాడుకుని గ్రామ అభివృద్ధికి కావలసిన సూచనలు,సలహాలు ఇచ్చినచో ఆ పద్ధతిలో అభివృద్ధికి వారు పూర్తిగా సహకరిస్తారని ప్రజలు సయ్య.మనంతో ముందు తరాల వారికి తోడ్పడే విధంగా ఆయా గ్రామాల పెద్దలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు గారికి మనమందరం సహకరించి, అభివృద్ధి పథంలో నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు . మీకు ఏ సమస్యలు, అనుమానాలు వచ్చిన నేరుగా వారిని సంప్రదించండి అని ఆయన యువకులని, గ్రామ పెద్దలని కోరారు.

## వైభవంగా శివాలయ ఆశ్రమ వార్షికోత్సవం

- **ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరం నడవాలి.**
- **శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**



**చట్టం న్యూస్ కొల్చారం :** ఆంజనేయ స్వామికి లక్ష తమలార్చన, మినపవడల నివేదన పరమాత్ముని తరించాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉన్నప్పుడే భగవంతుని చేరుకోగలుగుతామని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి , శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో మంగళవారం శివాలయ, ఆశ్రమ 5 వ వార్షికోత్సవ సందర్భంగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సాహరణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.108 ఒక వంద ఎనిమిది లీటర్ల ఆవు పాలతో శివాలయంలోని శివలింగానికి పాలాతో అభిషేకం చేశారు, లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ. 1000 మినప వడలతో ఆంజనేయ స్వామికి నివేదన చేశారు. ఈ సందర్భంగా స్వామివారు ప్రసంగిస్తూ లోకకళ్యాణార్థమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పరమాత్ముని సేవలో నిరంతరం ఉండాలని వివరించారు. ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక బాటలో నడిపించాలన్నదే ఆకాంక్ష అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ మహత్కార్యంలో భక్తులు, ప్రజలు పాల్గొని అభిషేకం, ఆంజనేయస్వామికి సామూహికంగా తమలార్చనలు చేశారు. ఆలయ ప్రాంగణమంతా శివ నామ స్మరణతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ, భజన మండలి సభ్యులు సంఘమేశ్వర్, పాండు రంగా చారి, వీరేశం, వెంకటరమణ రాజిరెడ్డి, ప్రభాకర్, ఆంజనేయులు, ఆరు గౌండ శ్రీధర్, మురళీధర్, రాజగౌడ్, ఆంజనేయులు, చిన్న రాములు, దశరత్, చెన్నయ్య, సంతోష్, రఘు, బొజ్జ వీరేశం, సంజీవ్ రావు, సిద్ధిరా ములు, సంతోష్, నాగేందర్, ఆనంద్, రామానుజం, బాలరాజు, అంజయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అప్పుల భాదతో యువకుడు ఆత్మహత్య



**చట్టం మెదక్ ప్రతినిధి :** తూప్రాన్ మున్సిపల్ పరిధి అభోతుపల్లి కి చెందిన పొడేటి యాదగిరి (28) మంగళ వారం తెల్లవారుజామున అత్త గారి ఊరైన తుర్కపల్లి మండలం కొల్తూరు లోని అత్తగారు ఇంట్లో దూలం కు టవల్ తో ఉరి వేసుకుని చనిపోయినట్టు తండ్రి పొడేటి లచ్చల్ తెలిపారు. తన కుమారుడికి తొమ్మిదేళ్ళ క్రితం కొల్తూరుకు చెందిన మహేశ్వరి తో పెళ్లి జరిగింది. ఇక్కడ ఉండటానికి ఇల్లు లేకపోవడంతో అత్త గారి ఇంటికి వెళ్లి అక్కడే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇతనికి ఆరేళ్ల కుమారుడు అనుదీప్ ఉన్నాడు. ప్రస్తుతం భార్య గర్భవతి. పొందేటి యాదగిరి కి అప్పులు భాధ పెరిగి మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు.ప్రభుత్వ అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు.

## బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్, ఫోక్సో కేసు నమోదు



**చట్టం,రామకృష్ణాపూర్:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ బాలిక వయసు (10) పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అదే కాలనీ చెందిన (19) సంవత్సరాల ఓ యువకుడు (10) సంవత్సరాల బాలిక నోరుమూసి అతని ఇంట్లోకి తీసుకెళ్లి ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినాడని, ఆ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బి.ఎన్. ఎస్ సెక్షన్ 74, 7, 8 ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మంచిర్యాల కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు స్థానిక ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొంటూ నేటి యువత చరవాణికి బానిసలుగా మారిపోయి గుర్తుతెలియని వెబ్ సైట్స్ లింకులను తెరిచి వాటి ద్వారా వచ్చిన అశ్లీల చిత్రాలను చూసి నేరాలకు పాల్పడుతూ వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలు చరవాణి ఉపయోగిస్తున్నప్పుడు తప్పనిసరిగా పర్యవేక్షించాలని వారికి సూచించారు. ఏది మంచో చెడో అనేది వారికి వివరించాలనికోరారు. ఎవరైనా మహిళలు, అమ్మాయిల పట్ల అసభ్యంగా, అమర్యాదగా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై తీవ్రంగా హెచ్చరించారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పనికి రావాలి

- **ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు**



**చట్టం/ పరకాల;** పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న కొత్త ఆహార భద్రత కార్డుల పర్యవేక్షణ కోసం వెళ్లి పరకాలకువెళ్లు దారిలో మిర్చీ ఏరడానికి వెళ్లి వస్తున్న కూలీలను ఆపి వారికి ఈ నెల 31 వ తేదీన ఆర్థిక సంవత్సరం మగుస్తున్నందున వంద పని దినాలు పూర్తి అవుతుంది కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి రావాలని సూచించారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా ప్రజల మేలు కోసమేనని ఒక కుటుంబానికి 100 రోజులు పని చేస్తే రోజుకు మూడు వందల చొప్పున ముప్పై వేలు వస్తాయని మిగతా రోజులు వేరే పని చేసుకునే అవకాశం ఉందని తెలిపారు అలాగే కనీసం 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా కింద 12000 వస్తాయని కాబట్టి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఉపాధి హామీ పనికి రావాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాస్ కారోబార్ శ్రీనివాస్ వెంట ఉన్నారు

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
26.03.2025


# చట్టసభలలో ప్రాతినిత్యం వహిస్తున్న వారు కోటేశ్వరులు కాదా..

- లోక్ సభ,రాజ్యసభ ఎంపీలకు జీతభత్యాల పెంపు దురదృష్టకరమే...?
- వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863





**చట్టం, నిర్మల ;** జై కిసాన్ జై జవాన్ అంటూ మనం నినాదం ఇస్తూ పొగడడం తప్ప, దేశానికి అన్నం పెడుతూ, ఎన్నో కష్టాల పాలవుతున్న రైతన్నలు దీనస్థితిలో వారి హక్కులను, డిమాండ్లను పరిష్కరించాలని ఢిల్లీ రాజధానిలో ధర్నాలు చేస్తున్నా రైతులకు కనీసం వారు పండించిన పంటలకు స్వేచ్ఛగా ధర నిర్ణయించుకొని, పంట అమ్ముకునే అధికారం కూడా లేదు. రైతులకు అనుకూలంగా ధరలు పెంచుకునే విధంగా, చట్టసభలలో చట్టాలను తీసుకురావాలని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని దేశ రాజధానిలో ధర్నా చేస్తున్న రైతులను అరెస్టులు చేస్తూ హింసకు దారి తీసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కనీసం వారు పండించిన పంటలకు ధరను నిర్ణయించుకునే అధికారం ,హక్కు కూడా లేదు. రైతులు పండించిన పంటను మార్కెట్టుకు తీసుకువేళ్తే దళారులే కొనుగోలు చేసుకుంటూ, అక్రమంగా సొమ్ము చేసుకుని, దోచుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. ఈ రోజు పార్లమెంట్ లో ఎంపీలకు జీతభత్యాలు పెంపు చేసుకుంటూ పెన్షన్స్ కూడా పెంచుకుంటూ దినసరి భత్యం పెంచుకుంటూ. గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం దురదృష్టకరం కాదా..? దేశానికి వెన్నుముక రైతే అంటూ రైతే రాజు అంటూ మనం ప్రతి రోజు నినాదించుకుంటాం కానీ రైతు ఇక్కడ కూలోడు అవుతున్నాడు . కనీసం వారిని గౌరవించిన సందర్భం లేదు. ప్రజల చేత ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యులకు జీతాలు పెంచుకునే అధికారం ఉన్నప్పుడు, దేశ ప్రజలందరికీ ముఖ్యంగా అన్నం పెడుతున్న రైతులకు ఆ హక్కు లేదంటే సిగ్గుపడాల్సిందే కదా..? 2023 ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి తీసుకొస్తూ గజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. లోక్సభ రాజ్యసభ ఎంపీలకు నెలకు 1లక్ష నుంచి 1,24000 లు వారికిచ్చే దినసరి భత్యాన్ని 2000 నుంచి 2500 వరకు పెంచుతూ అలాగే మాజీ ఎంపీలకు పెన్షన్ ను 25 వేల నుంచి 31,000 వరకు సవరించింది. ఐదేండ్లకొకసారి వారి జీతభత్యాలను పెంచుకునే అధికారం చట్టసభలు కల్పించినప్పుడు. అదే దేశం కోసం ఆకలితో అలమటిస్తున్న దేశ ప్రజలను రక్షించడం కోసం కష్ట పడుతూ నిత్యం ఎర్రని ఎండలో కష్టపడుతూ పంటలు పండిస్తున్న రైతులకు ధర నిర్ణయించుకునే అధికారం కూడా లేకపోవడం దురదృష్టకరమా కాదా..? ప్రజలతో ఎన్నుకోబడిన వారికి జీతాలు పెంచుకోవచ్చు. కష్టపడి పని చేసి పంట పండించిన రైతులకు ధరలు పెంచుకునే అధికారం లేదా..? ఇదెక్కడి దౌర్భాగ్యం. ఏదో ఓ మూలన ఆకలి కేకలు ఉన్నా ఈ దేశంలో జీతాలు పెంచుకోవడం దురదృష్టకరం. చట్టసభలలో ఉన్న వ్యక్తులందరూ కోటీశ్వరులే కదా...? ఉచిత ప్రజా సేవ చేయలేరా..? ఓ పక్క జీతాలు పెంచుకుంటారు మరోపక్క అక్రమంగా సంపాదన చేసుకుంటారు ఇదెక్కడి న్యాయం. ఇదేనా ప్రజాస్వామ్య దేశం..! మీకున్న ఆస్తులు దేశం కోసం తాకట్టు పెడతారా...? రైతు జీవితాన్నే తాకట్టు పెడుతున్నాడు కదా..? అయినా ధర పెంచుకునే అధికారం లేదు. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కూడా లేదు. మార్కెట్లో రైతు మాట్లాడితే, మార్కెట్ నుండి బయిటికి వెలగొడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఈరోజు దేశంలో రైతులు క్రాప్ హాలిడే ఇస్తే దేశ భవిష్యత్తు ఏంటి..? ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాల్సింది రాజ్యసభ , పార్లమెంటు సభ్యులే కాదు కార్పొరేట్ శక్తులు కూడా..! వ్యవసాయంలో గిట్టుబాటు ధర రాకున్నా, అకాల వర్షాలకు నష్టం కలిగిన ఓర్చుకుంటూ రైతు ఎంత ఓపికతో పంటలు పండిస్తున్న రైతులకు ఏనాడైనా రాజకీయ నాయకులు ఓదార్చి ఆదుకున్నారా..? సామాన్యులకు చట్టసభలలో అవకాశాలు కల్పించి జీతభత్యాలు పెంచుకున్నారంటే దానికో అర్థం ఉంది. చట్టసభలలో ఉన్న సభ్యులందరూ కోటేశ్వరులే ఎన్నికలకు ముందు వారిచ్చిన అఫిడవిట్ లో బయటపడిన సందర్భాలు లేవా..? ఇలాంటి సందర్భాలలో ఒక్కొక్క పార్లమెంటు సభ్యుడికి లక్ష 35 వేల రూపాయలు జీతభత్యాలు ఇవ్వాల్సిన అవసరమేంటి..? వారికి ఇచ్చే జీతభత్యాలతో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేయొచ్చు. ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా మన దేశ పరిస్థితి నెలకొంది. చట్టం చేతుల్లో ఉంది కదా అని వారి జీతభత్యాలు పెంచుకునే అధికారం వారికి ఉన్నప్పుడు పంట పండిస్తున్న రైతులకు కూడా ఆ అధికారం కల్పించాల్సింది కూడా చట్టసభలలోనే. ఇప్పటికైనా రైతులకు హక్కులు కల్పించి రైతు నిర్ణయించుకునే ధరకే కొనుగోలు చేసే విధంగా దిగుమతి చేసే విధంగా చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరి ఆ చట్టాలు తెస్తారా..? ఆ స్వేచ్ఛ మీకున్నప్పుడు కష్టపడి వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు ఎందుకు ఉండకూడదో.. ఇప్పుడు నిర్ణయించాల్సింది. దేశ ప్రజలే..

## ఒకే దేశం ఒకే ఎన్నిక పై అవగాహన కార్యక్రమం



**చట్టం /పరకాల ;** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక పై అవగాహన కార్యక్రమం బిజెపి పరకాల పట్టణ శాఖ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశానికి చాలా మేలు జరుగుతుందని పలుమార్లు ఎన్నికలు నిర్వహించడంతో దేశంపై ఆర్థిక భాగం పడడంతో పాటు సమయం వృధా అవుతుందని అన్నారు వాటిని తగ్గించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తేవడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య, చందుపట్ల రాజేందర్ రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయకుమార్, మార్త బిక్షపతి, సంగా పురుషోత్తం, దంచనాల సత్యనారాయణ, మారేడుగొండ భాస్కరాచారి, ఆకుల రాంబాబు, బూత్ అధ్యక్షులు మరాఠి నరసింగరావు, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, ఉడుత చిరంజీవి, బీరం రాజిరెడ్డి, గాజుల రంజిత్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేత



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గల ఎల్లమ్మ గుడిలో మంగళవారం రోజు ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ, మండల కమిటీలను ఏర్పాటు చేసి పదవి బాధ్యతల నియామక పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ఎర్రం రాకేష్ సమక్షంలో ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శిగా బాగాయి శ్రీనివాస్, ఆర్మూర్ మండల అధ్యక్షుడిగా గడ్డం ప్రవీణ్ గౌడ్, ఆర్మూర్ మండల మైనారిటీ అధ్యక్షుడిగా ఎండి మహబూబ్ లను నియమిస్తూ పార్టీ అధ్యక్షురాలు నుండి నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల వ్యాప్తంగా, మున్సిపాలిటీల పరిధిలో, గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రానున్న ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తామని జిల్లా ఉపాధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన అధ్యక్షురాలు అరుణ జ్యోతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇంటర్ మిత్రుల అపన్న హస్తం



**చట్టం ఆర్మూర్:** ఇంటర్ కలిసి చదువుకున్న మిత్రుడు చనిపోతే వారి కుటుంబానికి మిత్రులు మేమున్నామంటూ అపన్న హస్తం అందించారు. ఆర్మూర్ విజయ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ 2002 బ్యాచ్, చదివిన మిత్రుడు బాల్కొండ మండలం ఈత్వార్ పేట్ గ్రామానికి చెందిన ఎలిగేటి శివానంద్ 38 సంవత్సరాలు, తండ్రి పేరు సాంబయ్య గత నెల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందాడు. శివానంద్ కు తల్లిదండ్రులు ఆరు సంవత్సరాల క్రితమే చనిపోయారు. శివానంద్ పిజి పూర్తి చేసి చిన్న ప్రైవేటు ఉద్యోగం చేసేవాడు. ఆయనకు భార్య, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. గత నెల క్రితం తీవ్రమైన తలనొప్పి ఉందని కుటుంబీకులకు చెప్పి పడుకున్నాడు. పిల్లలు తన తండ్రిని లేపేందుకు ప్రయత్నించగా విగత జీవిగా పడి ఉన్నాడు. ఆటోలో ఆర్మూర్ ఆస్పత్రి వైపు తరలిస్తుండగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించుకున్నారు. వాట్సాప్ ద్వారా విషయం తెలుసుకున్న ఇంటర్మీడియట్ మిత్రబృందం ఈ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యారు. వారి కుటుంబానికి ఆసరాగా తమ వంతు సహాయ సహకారం అందించాలనుకున్నారు. ఒక్క మెసేజ్ తోనే 15 రోజుల్లో విదేశాల నుండి, ఇక్కడే స్థిరపడిన ఇంటర్ మిత్రబృందం కలిసి రూ. 75 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. యువకుడి మరణం ఆ కుటుంబానికి తీరని లోటుగా మారింది. రాజకీయ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించాలని వారి కుటుంబ సభ్యులు ప్రాధేయ పడుతున్నారు.

## ఘనంగా బ్లాక్ అండ్ వైట్ డే



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని స్కాలర్స్ ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం రోజు బ్లాక్ అండ్ వైట్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుపు రంగు శాంతికి చిహ్నంగా నలుపు రంగు చెస్ బోర్డులో ఉన్న అది అధిగమించే విధంగా ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ఉపయోగపడే విధంగా ఉంటుందని నలుపు తెలుపులకు భేదం లేదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నలుపు తెలుపు రంగు దుస్తులతో ఆలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వేణు, ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయులు ఒడ్డెన్న, ఇంచార్జ్ కృప, ఎగ్జామినర్ అనిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడులను అరికట్టాలి

- న్యాయవాద రక్షణ చట్టం తేవాలి
- హత్యకు గురయిన సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి
- హైకోర్టు న్యాయవాది ఇనుముల.



**చట్టం రామగుండం కమిషనరేట్:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇజ్రాయిల్ ని నడి రోడ్డుపై దారుణంగా హత్య చేసిన విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాద రక్షణ చట్టం తేవాలని, రాష్టంలో న్యాయవాదుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని హైకోర్టు న్యాయవాది, మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ లోని హైకోర్టు వద్ద వారికి నివాళులు అర్పించి,సీనియర్ న్యాయవాదులతో కలిసి హైకోర్టు విధులను బహిష్కరించి రోడ్డుపై ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేసి,నేరస్తుడిని కఠినంగా శిక్షించాలని, హైకోర్టు డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం అడ్వకేట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో న్యాయవాద సంఘాల నాయకులు మాట్లాడుతూ.... రాష్టంలో న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు రోజురోజుకి పెరుగుతున్నాయని,నాటి గట్టు దంపతుల నుండి నేటి ఇజ్రాయిల్ దాకా హత్యలు ఆగడం లేదని, దాడులు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే "అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ " బిల్లు వెంటనే ప్రవేశ పెట్టి చట్టం అమలు చేయాలని, అందుకు ఒక బృందం రాష్ట్ర గవర్నర్ ని, ముఖ్యమంత్రి ని, అసెంబ్లీ స్పీకర్ ని కలిసి కోరాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మంథనికి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తో పాటు తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రవీందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు వి. రఘునాథ్ , చిక్కుడు ప్రభాకర్, రాపోలు భాస్కర్ , నూతనంగా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న జగన్ , పొన్నం రవీందర్ యాదవ్ , ఎడ్ల రవి కుమార్ పటేల్ , జూనియర్ న్యాయవాది నరేష్ రాథోడ్ తో పాటు అనేక మంది సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

- సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www. cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి,1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి




**చట్టంరామగుండంకమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం వీటీసీ (ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్) గోదావరిఖని లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఏ. శంకర్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు బెట్టింగ్ లు, డిజిటల్ అరెస్ట్, ముల్టీలెవెల్లింగ్ మార్కెటింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www. cybercrime. gov. in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు.అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, శేక్ రియాజ్, పెద్దల సంతోష్, కానిస్టేబుల్స్, కీర్తి వెంకటేష్, తిరుపతి, నిమ్మతి శ్రీనివాసు పాల్గొన్నారు.

## సహ చట్టం గ్రామకన్వీనర్ గా శ్యామ్ నియామకం



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ/గోరుకొత్తపల్లి, మండలం/గ్రామానికి చెందిన యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ, (యు ఎఫ్) గ్రామ కన్వీనర్ గా నిమ్మల శ్యామ్ ని నియమించినట్లు ఆర్టిఐ మండల కన్వీనర్ మాస్ రాజు తెలిపారు, నిమ్మల శ్యామ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులలో ప్రశ్నించే గొంతుకనై పనిచేస్తానని, అవినీతి తావు లేకుండా పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని, అవినీతి అక్రమాలు తావు లేకుండా అవినీతి పాలనకు అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం ఒక ఆయుధంగా పనిచేస్తుందని నన్ను ఎన్నిక చేసినందుకు మండల కన్వీనర్,కు జిల్లా కమిటీకి మండల కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేట్ డయాగ్నో సిస్ కేంద్రాలలో ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి




**చట్టం రామగుండం కమిషనరేట్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి పెద్దపల్లి టౌన్ లోని ప్రైవేట్ డయాగ్నో సిస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి నగర్ లోని లక్మి శ్రీనివాస డయాగ్నొస్టిక్ అండ్ ఇమేజింగ్ సెంటర్, కమాన్ రోడ్ లైన్ లో గల ప్రైమ్ డయాగ్నొస్టిక్ సెంటర్ లను తనిఖీ నిర్వచించారు. రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు. గత తేదిలలోని ఇమేజింగ్ లను కూడా చూశారు. "పుట్టబోయేది ఆడబిడ్డా, మగ బిడ్డా అని ఇక్కడ చెప్పబడదు, అది చట్ట రీత్యా నేరం" అని బోర్డు లు అందరకి అగుపడేలా పెట్టాలి అని అన్నారు. తదనంతరం నక్షత్ర కంటి దవాఖానా, మల్లికార్జున హాస్పిటల్, తిరుమల హాస్పిటల్, అనీస్ హోమియో క్లినిక్ లను తనఖీ చేశారు. చిన్న లోపాలు ఉంటే సరిచేసుకోవాలి అన్నారు. అట్టి వాటికి నోటీసు ఇస్తాం అని అన్నారు. ప్రైస్ లిస్ట్ ప్రకారం మాత్రమే ఫీజు తీసుకోవాలి అని అన్నారు. అగ్నిమాపక చర్యలో భాగంగా ఫైర్ ఎక్స్టి ంగ్ విషర్ లను గోడకు బిగించాలి. వాటిలోని గ్యాస్ ను ఎక్స్పైర్ కాగానే కొత్త గ్యాస్ నింపించాలి అని అన్నారు. బయో మెడికల్ వేస్టేజ్ ను ప్రాపర్ గా డిస్పోజ్ చేయాలి అని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలి అని అన్నారు లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన స్థానిక ఎస్సై



**చట్టం, రామకృష్ణాపూర్:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో సైబర్ క్రైమ్ నేరాల పట్ల విద్యార్థులకు పట్టణ ఎస్సై రాజశేఖర్ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు, మహిళలు, బాలికలపై జరుగుతున్నా నేరాల పట్ల అలాగే మోసపూరితమైన ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్, ఆన్లైన్ ద్వారా జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయో వారికి వివరించారు. ఏదైనా ఆన్ లైన్లో మోసం జరిగినప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని వారికి సూచించారు. అలా చేస్తే తక్షణమే చర్యలు తీసుకొవడంతో పాటు వారికి న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థినులు స్వీయ రక్షణ తీసుకోని ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. తమ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే అధైర్య పడకుండా పోలీసులకు సమాచారం అందిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరైవుతున్న విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించి అటు పాఠశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల షీటీమ్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ జంగు, పోలీస్ సిబ్బంది ఓంకార్, బాలకృష్ణ, సతీష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కందకుర్తి లిఫ్ట్ ద్వారా పంట పొలాలకునీరు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం మంగళవారం కందకుర్తి ఎత్తిపోతల పంపు, మోటార్లను, మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ చొరవతో అధికారులతొ పరిశీలించారు. పాడైన మోటార్లను రిపేర్ చేయించి నీలలో పంట పొలాలకు కాలువల ద్వారా నీరు అందిస్తున్నామని తెలిపారు. కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎల్ రాజు మాట్లాడుతూ అలీ సాగర్ కాల్వల ద్వారా రైతుల 200 ఎకరాల పంట పొలాలకు నిరంధించిన ఘనత మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి దక్కుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం వలన రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని దుయ్యబట్టారు. ఇంకా రెండు తడులకు నీటిని లిఫ్ట్ కాలువల ద్వారా అందించి పంటలను కాపాడే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. అలీ సాగర్ ఆయకట్టుపై ఉన్న పంట పొలాలు చివరి దశకు చేరడంతో అక్కడ అలిసాగర్ నీరును నీల పంట పనులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల పంట పొలాలకు నీరు అందించి కాపాడుతున్న మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి రైతులు, కాంగ్రెస్ పార్టీనాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గంగాకృష్ణ, నీల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొక్కుల సాయిలు, రైతులు సాయన్న, సాయిలు, గంగ కిషన్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వారీభాయి నామవిస్తరణ చేయాలి




**చట్టం ఆర్మూర్:** తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వారీబాయి పేరు పెట్టి నామవిస్తరణ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం, ఏవైఎస్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ భవన్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్గదర్శకులుగా తెలంగాణ ఉద్యమ నేత, మాజీ జడ్ పి చైర్ పర్సన్, అంబేద్కరైట్ అడ్వకేట్ గంట సదానందం మాట్లాడుతూ, ఈశ్వారీభాయి నిజమైన తెలంగాణవాది అన్నారు. తొలితరం తెలంగాణ పోరాట యోధురాలు, ఆమె అనేక ఉద్యమాలతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరు చేసిన వీరనారి అన్నారు. ఆ రోజుల్లో తెలంగాణ ప్రజా సమితి, టిపిఎస్ ఉద్యమ సంఘంలో క్రియశీలక పాత్ర పోషించారన్నారు. ఆ టిపిఎస్ కు మదన్ మోహన్ కన్వీనర్ గా, మర్రి చెన్నారెడ్డితో సహా 3వ వరుసలో అత్యంత ప్రముఖ పాత్ర నిర్వహించారన్నారు. అదేవిధంగా విద్యా, వైద్యం, సాగునీరు, పరిశ్రమలు, విద్యాలయాలు మొదలైన శాఖల్లో తమ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను ఆమె అసెంబ్లీలో గొంతేత్తారన్నారు. అట్టి మహిళా యోధురాలి పేరును యూనివర్సిటీకి నామకరణ చేయడం వందశాతం సబబే అన్నారు. రాష్ట్ర సీఎం త్వరలో నిర్ణయం తీసుకోవాలని, లేనిచో తెలంగాణవాదులు, ఎస్సీ ఎస్టీ, బీసీ ప్రజలు ఉద్యమించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఏవైఎస్ జిల్లా అధ్యక్షులు ఇత్వార్పేట్ లింగన్న మాట్లాడుతూ, జనగం జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి అన్నారు. ఆశా వర్కర్లపై నిర్బంధం సడలించాలి, వారి డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని రాష్ట్ర సర్కారుకు కోరారు. ఈ ప్రెస్ మీట్లో గోసంగి సంఘం నాయకులు లింగస్వామి, ఆదివాసీ నాయకపోడ్ సంఘం నేత నారి గంగాధర్, కొండ్రు నరేష్, పస్తం గంగాధర్, అడ్వకేట్ మామిడి రాజేశ్వర్, జర్నలిస్ట్ పింజ సుదర్శన్, ముంబైనేత మూలనివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుక అందజేసిన కాంగ్రెస్ నాయకులు..




**చట్టం / నడికూడ;** నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగకు తెలంగాణ ముఖ్యమంత్రి రంజాన్ కానుకలను ప్రతి ముస్లిం సోదరులకు అందజేస్తున్నారని అందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం సోదరులకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్లే మలహల్రావు, సమన్వయ సమితి నాయకులు పర్నం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కోడెపాక ఐలయ్య, రవీందర్ యాదవ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పై కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**చట్టం, రామకృష్ణాపూర్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అతనిపై చర్యలు తీసుకోవాలని చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాజా రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ కు మంగళవారం పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అందరికీ బాపు అయిన కేసీఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆయనపై దర్యాప్తు చేపట్టి పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీల కక్ష సాధింపులతో చీకటి ఒప్పందాలు చేసుకొని బిఆర్ఎస్ పార్టీని ఎదగకుండా నిందలు వేస్తుందని వారిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని టీచర్స్ కాలనీ లోని నిజాంసాగర్ కెనాల్ లో మంగళవారం రోజు ఉదయం పూట గుర్తు తెలియని మగ మనిషి శవం లభించినట్లు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మృతుని వయస్సు సుమారు 35 నుండి 45 సంవత్సరాల మధ్య కలదు. మృతుని ఒంటిపై నలుపు రంగు ఆఫ్ హాండ్స్ టీషర్ట్, సిమెంటు రంగు నైట్ ప్యాంటు కలవు. మృతుడి ఆచూకీ తెలిసినవారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరన్నారు.

## అంతర్నీ పాఠశాలకు ప్రింటర్ అందజేత



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుబీర్ మండలం అంతర్నీ గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఓ ప్రింటర్ మిషను అందజేసిన దాత జాదవ్ మహాత్రావు పటేల్ ప్రముఖ విశ్లేషణాత్మక రసాయనిక శాస్త్రవేత్త అమెరికాలో వారి కుమార్తె పుట్టినరోజు శుభ సందర్భంగా స్థిరపడ్డారు ఈ నేపథ్యంలో తమ గ్రామాన్ని మర్చిపోకుండా తన వంతు సహాయంగా గ్రామం నుండి విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఇంకా పైకి ఎదిగి మంచి మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత శిఖరాలు ఎదిగి గ్రామ పేరును నిలబెట్టేలా పాఠశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ తో పాటు ల్యాప్టాప్ ప్రింటర్ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధ్యాపకులు భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంధ్ర పటేల్ సొసైటీ మెంబర్లు తదితరులు పాల్గొనగా అంతకుముందు వీరికి సత్కరించారు.

## వివాహిత అదృశ్యం కేసు నమోదు



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా మెస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆశీర్వాదం గత రెండు నెలల క్రితం పని మీద చెన్నై వెళ్లి అప్పుడప్పుడు ఇంటికి వస్తూ వెళ్తున్నాడు ఈ నెల తేదీ 19వ తారీఖు నాడు ఆశీర్వాదం తన భార్య అయిన రాజేశ్వరి కి ఫోన్ చేయగా బిజీ రావడంతో ఎందుకు బిజీ వస్తుందంటూ మందలించినాడు తేదీ 20వ తారీకు నాడు ఇంటికి వచ్చి చూడగా ఎల్లారెడ్డి నందు తన ఇంట్లో తన భార్య కనిపించలేదు ఇట్టి విషయమై ఇంటి యజమాని ని అడగగా ఆమె ఎక్కడికో చెప్పకుండా వెళ్ళిపోయింది అని తెలపడంతో ఇట్టి విషయమై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఆశీర్వాదం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతిని జయప్రదం చేయండి




**చట్టం గంగారాం:** గంగారం మండల కేంద్రంలో ఆదివాసీ లిబరేషన్ టైగెర్స్ వ్యవస్థాపక కార్యదర్శి కుంజ రాము వర్ధంతి పోస్టర్లను తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆదివాసి ముద్దుబిడ్డ ప్రజా యుద్ధ వీరుడు ALT వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతి ఈ నెల 27న మోకాళ్ళపల్లి గ్రామంలో 20వ వర్ధంతి కార్యక్రమానికి అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో గంగారం తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పెనక వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి కల్తీ రమేష్ దొర పటేళ్ల సంఘం అధ్యక్షులు బీరబోయిన సమ్మయ్య తుడుం దెబ్బ మండల ఉపాధ్యక్షులు ఈసం శ్యామ్ రావు రాజబాబు తదితరులు పాల్గొన్నారు

## వైద్యం వికటించి మహిళ మృతి




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని గౌతమి హాస్పిటల్ నందు ఆపరేషన్ నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు గుండెపోటు వచ్చి నందిపేట్ మండలం షాపూర్ గ్రామానికి చెందిన మార్వాడి మాన్విత, అలియాస్ అంబిక, భర్త పేరు సురేష్, వయస్సు 23సంవత్సరాలు, అను మహిళ చనిపోయినట్లు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐపి సత్యనారాయణ గౌడ్, ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె భర్త యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

## దేగాం గ్రామంలో సిసి రోడ్డు పనుల ప్రారంభం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం దేగాం గ్రామంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజు స్మశాన వాటికకు సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి యాదగిరి మాట్లాడుతూ, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి, ఎంపీ అరవింద్‌కు గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ మండల బీజేపీ ఉపాధ్యక్షుడు దోమల రమేష్, ఆలూర్ మండల బీజేవైఎం జనరల్ సెక్రటరీ ప్రణీత్ గౌడ్, బూత్ అధ్యక్షుడు బింగి రవి పాల్గొన్నారు.

# ర్యాగింగ్ భూతాన్ని భూస్థాపితం చేయాలి



విద్యా సంస్థలలో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు అనేక కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్ననూ అడపాదడపా ర్యాగింగ్ ఘటనలు చోటుచేసుకుంటునే ఉన్నాయి. ర్యాగింగ్ పేరుతో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను మానసికంగాను మరియు శారీరకంగా గానూ వేధిస్తున్న ఘటనలు ఈ మధ్య కాలంలో అధికంగా చోటుచేసుకుంటున్నాయి. విద్యా సంస్థల్లో తీవ్రమైన ర్యాగింగ్ ఘటనలు జరుగుతున్ననూ కూడా చాలా కొద్ది మంది మాత్రమే ఫిర్యాదు చేస్తుండగా కొందరేమో బయటకు చెప్పుకోలేక మౌనంగా ఉండి పోతున్నారు. కొందరు ర్యాగింగ్ ఒత్తిడి మూలంగా ఏకంగా ఆత్మహత్యలు చేసుకోవడం కడు విచారకరం. ఇటీవల సొసైటీ అగెనిస్ట్ వాయిలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అనే సంస్థ ఉన్నత విద్యా సంస్థలలో ర్యాగింగ్ భూతంపై 1,946 కాలేజీల నుంచి జాతీయ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్‌కు గత మూడేళ్లలో అందిన 3,156 ఫిర్యాదులను విశ్లేషించి లోతైన అధ్యయనం నిర్వహించి 'స్టేట్ ఆఫ్ ర్యాగింగ్ ఇన్ ఇండియా 2022 2024' పేరుతో నివేదికని వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ 2022 2024 మధ్య కాలంలో మొత్తం 51 మంది విద్యార్థులు ర్యాగింగ్ కారణంగా ప్రాణాలు కోల్పోవడాన్ని ఈ నివేదిక బహిర్గతపరచింది. ఇలా ప్రాణాలు కోల్పోయిన వారిలో ప్రాణాలను రక్షించాల్సిన వైద్య విద్యార్థులు సగం మంది ఉండడం విషాదకరం. వైద్య కళాశాలల్లోనే ఎక్కువ సంఖ్యలో ర్యాగింగ్ ఫిర్యాదులు రావడం మూలంగా ఆ వైద్య కళాశాలలను ర్యాగింగ్‌కు 'హాట్‌స్పాట్స్'గా గుర్తించినట్లు ఈ నివేదిక వెల్లడించడం గమనార్హం. భారతదేశ విద్యార్థుల జనాభాలో వైద్య కళాశాలలు కేవలం 1.1 శాతం మాత్రమే ఉన్నప్పటికిని 2022 2024 లలో మొత్తం ర్యాగింగ్ ఫిర్యాదులలో 38.6 శాతం, తీవ్రమైన కేసుల్లో 35.4 శాతం మరియు ర్యాగింగ్ సంబంధిత మరణాలలో 45.1 శాతం వైద్య కళాశాలలు కలిగి ఉండడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం అని నివేదిక పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. గతంలో రాజస్థాన్ లోని కోటాలో 57 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడడం మూలంగా ఆ కోటా విద్యార్థుల ఆత్మహత్యలపై దేశంలో విస్తృత చర్చ జరుగుతున్నప్పటికిని కూడా ర్యాగింగ్ వల్ల సంభవించే మరణాలపై పౌర సమాజం, మీడియా, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వం సమాన శ్రద్ధ చూపడం లేదు అని నివేదిక వెల్లడించడం తద్వారా ఆయా విద్యా సంస్థల మరియు ప్రభుత్వ వైఫల్యాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి అని చెప్పవచ్చు. ర్యాగింగ్ ఘటనలు పునరావృతం కాకుండా ఉండే దిశగా ఈ నివేదిక పేర్కొన్న సూచనలను విద్యా సంస్థలు పకడ్బందీగా అమలు పరచాల్సిన అవసరం తప్పకుండా ఉంది. తద్వారా విద్యా సంస్థలలో ర్యాగింగ్ ఘటనలు పునరావృతం కాకుండా నివారించవచ్చు.

**-జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్**
**సెల్: 94933 19690**

## క్షయ వ్యాధి పట్ల అవగాహన ముఖ్యం



- మన దేశంలో అత్యధిక మంది క్షయవల్లేచనిపోతున్నారు.టీబీ (క్షయ) దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడంప్రారంభించింది.ఒకప్పుడు ఇదొక భయంకరమైన అంటు వ్యాధి. పేదరికం వల్ల, సరైన చికిత్స దొరక పోవడం వల్ల ఎక్కువ మంది ఈ వ్యాధితో చనిపోతున్నారు.
- 1882మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది.
- మైకోబాక్టీరియం ట్యూబర్ క్యూలోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి వస్తుంది. ఇది సాధారణంగాఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే ఇది శరీరంలోని ఏదైనా అవయవానికి కలిగి ఉంటుంది. క్షయ అనేది నయం చేయగల మరియు నివారించగల వ్యాధి. ఊపిరితిత్తుల టిబి దగ్గు, తుమ్ము లేదా బిందువుల ద్వారా ఉమ్మివేసినప్పుడు ఇది వ్యక్తి నుండి వ్యక్తికి గాలి ద్వారా వ్యాపిస్తుంది.
- టిబి ఉన్న వ్యక్తి దగ్గు, నిరీక్షణ, హిమోప్టిసిస్, జ్వరం, రాత్రి చెమటలు, ఆకలి లేకపోవడం లేదా 2 వారాల కన్నా ఎక్కువ బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. క్షయవ్యాధి నిర్ధారణ మరియు చికిత్స పూర్తిగా ఉచితం మరియు జాతీయ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామర్ (ఎన్‌టిఇపి) చేత సమన్వయం చేయబడుతుంది.దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని కలిస్తే పూర్తి వివరాలు చెప్తారు.
- ప్రోగ్రామర్ యొక్క లక్ష్యం 2025 నాటికి టిబిని అరికట్టడం. ఈ లక్ష్యాన్ని సాధించడంలో ప్రధాన సమస్య ఔషధ నిరోధక టిబి కేసుల సంఖ్య పెరగడం. జాతీయ మార్గదర్శకాలను ఎదుర్కోవటానికి, పల్మనరీ మరియు అదనపు పల్మనరీ రెండింటిలోనూ టిబి యొక్క వైద్యపరంగా అనుమానించ బడిన కేసు. చికిత్స ప్రారంభించే ముందు జన్యుపెర్ట్, లైన్ ప్రోబ్ అస్సేస్, కల్చర్ వంటి పరీక్షల ద్వారా కఫం వంటి నమూనాల సున్నితత్వ పరీక్షలు చేస్తారు.
- ఈ పరీక్షలు చేయడం మరియు ఔషధాలు మరియు మాదకద్రవ్యాల నిరోధక టిబి మధ్య భేదం గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి. ఔషధాల సంఖ్య, చికిత్స యొక్క వ్యవధి మరియు అవయవం మీద ఆధారపడి ఉంటుంది.
- చికిత్స మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు. ఫైబ్రోసిస్, బ్రోన్కియాక్టసిస్, సిఓపిడి మొదలైన దీర్ఘకాలిక సీక్వెల్ ప్రారంభ రోగ నిర్ధారణ మరియు చికిత్స ద్వారా నివారించవచ్చు. 2025 నాటికి టిబిని అంతం చేసే లక్ష్యాన్ని సాధించడానికి మనమంతా ముందుండాలి.అదే విధంగా మంచి ఆహారం తీసుకోవాలి. కనీసం 6నుండి 9నెలల పాటు మందులువాడాలి. నెలకొకసారి పరీక్షలు చేయించు కోవాలి. మందులు వాడేటప్పుడు తప్పనిసరిగా వైద్యుల సలహాలు తీసుకోవాలి. మందులు వాడేటప్పుడు ఏదైనా సమస్య వస్తే వెంటనే ఆరోగ్య సిబ్బంది కి తెలపాలి. అదే విధంగా పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. గాలి, వెలుతురు బాగా వచ్చే ప్రదేశం లో నివసించాలి

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**

## సింగోటం గ్రామవాసికి గౌరవ డాక్టరేట్



అతి సామాన్య గీత కార్మికుల కుటుంబంలో జన్మించినాడు. మద్యతరగతి కుటుంబం కనుక ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడేవారు. ఇతని తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. ఉన్నత చదువు చదువుకున్న ప్రభుత్వ కొలువు రాలేదు. ఏరోజు తన తలరాతను నిందించలేదు. కొన్నాళ్ళు ప్రైవేటు టీచర్ గా పనిచేశాడు. తనకులవృత్తి చేసుకుంటూ.చిన్నచితక వ్యాపారాలు చేస్తుకుంటు జీవనోపాధిని పొందుతున్నారు. ఇతను చిన్నతనంలో చాలా పేదరికంతో జీవించారు. ఆసమయంలోతన తల్లి వెంట ఉంటు అవమానాలు, ఈసడింపులు, ఛీత్కారాలు కటిక పేదరికాన్ని కళ్ళారా స్వయంగా అనుభవించి చూశాడు. నాలాగ ఎంతో ప్రతిభ ఉండి ఆర్థికంగా లేక కనుమరుగైపోవడం చాలాబాదేసింది . అలాంటి వారు ఆత్మస్థైర్యం తో, పట్టుదలతో ఎదుర్కొనే విధంగా ఆత్మాభిమానం మెండుగా ఉండాలని తెలియజేసే వారు. ఏమనిషైనా పుట్టుక నుంచి మరణం వరకు దశల వారీగా ప్రతి అంశాన్ని తనకలంతో రాసి చైతన్యం చేసేవాడు. ఈయన కులం పేరు " బహుజన నేస్తం ఇతడు కుల సంఘంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ పదవులు నిర్వహించారు. దీనితోపాటు బహుజన కులాలను చైతన్యం చేస్తు అడుగులు వేస్తు అనునిత్యం అందరికీ అందుబాటులో ఉండే వారు. ఈయన రాసిన కవితలు & ఆర్టికల్ &రచనలు సమాజం పరంగా గుర్తింపును పొందాయి. నినాదం, చట్టం, పరిమళం, నిజం, ఉదయం, అన్వేషణ, ప్రజావాక్కు, వారిది, లోకహితం, గౌతమి, ఈపత్రికల్లో ప్రచురితమైనాయి. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కవులు అందరు ఆయా సందర్భాన్ని బట్టి కవి సమ్మేళనం నిర్వహించేవారు. అందులో సమ్మక్క సారలమ్మ జాతర & పోలీసుల అమరవీరుల దినోత్సవం, గ్రంథాలయం వారోత్సవాలు ఇలా ఈ మూడు పుస్తకాల సమ్మేళనం పాల్గొన్నారు. వీటిని క్లిప్పింగ్ చూసిన వారు "యునైటెడ్ నేషన్స్ ఇంటర్ నేషనల్ పేస్ కౌన్సిల్ కాన్ఫరెన్సిఅవార్డు "డాక్టరేట్ అవార్డు ప్రదానోత్సవం చేయుట జరిగింది. కేంద్రపాలిత ప్రాంతం అయిన "పాండిచ్చేరి" లో వివిధ రాష్ట్రాలకు చెందిన వారిని కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర,ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వివిధ రకాల కళలకు సంబంధించిన వారికి ఈ డాక్టర్ రేట్ అవార్డు, మెమొంటోను ఇవ్వడం జరిగింది. తానురాసిన ప్రతి విషయం చిన్న చిన్న ప్రతికలలో వస్తే సంతోష పడేవారు. ఏదోఒక రోజు పెద్ద ప్రతికల్లో తాను రాసినవి చూడాలన్న దే అతని కళ.ఇపుడు అదినిజమైనందుకు సంతోషపడుతు అతడికి సపోర్టు చేసిన కుటుంబానికి, తల్లి దండ్రులకు, ఆప్తులకు, మిత్రులకు, స్నేహితులకు, కులస్థులకు, పెద్దలకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి కి ప్రత్రేక కృతజ్ఞతలు తెలిపారు.

**మధుసూధన్ గౌడ్ మాచర్లకవి& రచయిత.**
**గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

## మాలపల్లిలో సిసి రోడ్ల ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం గుత్ప గ్రామంలోని మాలపల్లి మహారాజుల కాలనీలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రూ. 45లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభమయ్యాయి. అదనంగా, ఎన్ఆర్‌జిఎస్ నిధులతో రూ. 25 లక్షలు, ఎస్‌డిఎఫ్ నిధులతో రూ. 20 లక్షలు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జితేందర్ మాట్లాడుతూ, అడగగానే మంత్రి ద్వారా నిధులు సమకూర్చిన ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. బీజేపీ మత రాజకీయం చేస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రూప, జితేందర్, కొండ్ర నరేష్, మేరా గంగాధర్, ప్రసాద్, కొండ్ర గంగాధర్, భూమేశ్వర్, పెద్దబైరి సతీష్, సాయిలు, పోషన్న, జగదీశ్, శ్రీధర్ వంశీ, కళ్యాణ్, సురేష్, బాండ్లపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎస్ పిడి ఇ కవిత కు వినతి పత్రం



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండల పరిధిలోని రైతుల పంట పొలాలకు ఏప్రిల్ మాసం మొత్తం నీటి సరఫరా చేయాలని కేశవపట్నం గ్రామ రైతులు మంగళవారం తాడికల్ ఎస్సారెస్పీ కవిత,కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ,ఎల్ ఎం డి, డ్యామ్ నుండి వరంగల్ వెళ్లే కాలువ ద్వారా మా పొలాలకు నీటి సరఫరా జరుగుతోంది. ప్రభుత్వం మార్చి 31వ తేదీ వరకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. అయితే, మా పంటలు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో పంటలకు నీరు చాలా అవసరం. ఏప్రిల్ మాసం చివరి వరకు నీటిని సరఫరా చేస్తేనే పంటలు పండుతాయని లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు.కావున, ఏప్రిల్ మాసం చివరి వరకు నీటిని విడుదల చేసి మమ్మల్ని ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోని రైతులకు న్యాయం జరిగేలా చేయాలని లేదంటే రైతులందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పి వెంకటి, సతీష్, బొజ్జ రవి, సదానందం, కిషోర్, కట్ట స్వామి, ఎండి యాకూబ్ పాష, కొమురయ్య, చంద్రయ్య, రమేష్, పోచయ్య, రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట మండలం ఖుదావంద్ పూర్ గ్రామంలో ఆర్మూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళరాపు తుక్కన్న, ని పరామర్శించారు. వారి అర్యోగం గురించి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు హరీష్, పిఎసిఎస్ డైరెక్టర్ తోట మహేష్, మాజీ ఉపసర్పంచ్ మంగలరపు చిరంజీవి, మంగళరపు ధర్మాన, గోజూరు పోశెట్టి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ శ్రీకాంత్, పేర్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చట్టం: శంకరపట్నం :** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరు అవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సదానందం, మాజీ ఉప సర్పంచ్ అడితం కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కాల్వ పాపిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన ఆశా కార్యకర్తలు



**చట్టం, శంకరపట్నం :** ఖమ్మం కమిషనరేట్ ముట్టడి సందర్భంగా అరెస్ట్ అయిన ఆశా కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం శంకరపట్నం మండలంలోని ఆశా కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలను వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, పనికి తగ్గ పారితోషికం ఇవ్వడం లేదని ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు రామగిరి రాజామణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాలను గుర్తించి పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలని, అలాగే 18 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, లలిత, సులోచన, స్వప్న, పుష్ప,జహీదా, లత రజిత, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని మహిళా మృతి



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి ::** బోదాసు సాయవ్వ తండ్రి వెంకటయ్య, వయసు 43 సంవత్సరాలు, వృత్తి రౌతు కొట్టుట, కులము వడ్డెర, కొట్టాల గ్రామము ఎల్లారెడ్డి మండలము కామారెడ్డి జిల్లా ఈరోజు ఉదయము కామారెడ్డి నుండి ట్రైన్ లో స్టేషన్ మాసాయిపేట రైల్వే స్టేషన్ లో దిగి పని నిమిత్తము తూప్రాన్ వైపు వెళ్ళుటకు గాను నడుచుకుంటూ స్టేషన్ మాసాయిపేట గ్రామ శివారులోని ఎన్హెచ్ 44 రోడ్డు దాటుతుండగా అదే సమయంలో చేగుంట వైపు నుండి తూప్రాణ వైపు వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు డ్రైవరు తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి రోడ్డు దాటుతున్న సాయవను ఢీకొనగా సాయవ్వకు నుదుట తలకు బలమైన గాయాలు తాకి అక్కడికక్కడే మరణించినది ఇట్టి విషయంలో మృతురాలు అన్న అయినా బోదాసు సాయిలు ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై జి చైతన్యకుమార్ రెడ్డి కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు ప్రారంభించినాడు.

## శిశువు విక్రయం.. ఇద్దరిపై కేసు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** మగ శిశువును విక్రయించిన ఘటనలో కామారెడ్డి పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. శిశువును విక్రయించగా వచ్చిన డబ్బుల విషయంలో గొడవ జరగడంతో ఈ ఘటన వెలుగుచూసింది. ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం కామారెడ్డిలోని వీక్లీ మార్కెట్ సమీపంలో కొందరు వ్యక్తులు గొడవ పడుతున్నారన్న సమాచారంతో ఏఎస్సై రంగారావు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు విచారణ చేపట్టగా.. ఒకరికి పుట్టిన మగ శిశువు వేరే వారికి అమ్మగా వచ్చిన డబ్బుల విషయంలో గొడవ జరుగుతుందని తేలింది. దీంతో పోలీసులు చైల్డ్ ప్రొటెక్షన్ అధికారికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకున్నారు.డీసీపీవో విచారణలో క్యాసంపల్లికి చెందిన పల్లపు రాజమణినర్సింలు దంపతులకు పుట్టిన మగ బిడ్డను ఈనెల 19న మధ్యవర్తులైన పిట్ల వెంకటి, రాములు సమక్షంలో రూ.55వేలకు సిరికొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన భార్యాభర్తలకు విక్రయించారు. కామారెడ్డి పోలీసులు విచారణ చేపట్టి శిశువును అక్రమంగా కొనుగోలు చేసిన వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకొని డీసీపీవోకు అప్పగించారు. శిశువును అమ్మిన వారితో పాటు మధ్యవర్తులు, కొన్నవారిపై కేసు నమోదు చేశారు. శిశువు రక్షించిన ఏఎస్సై రంగారావు కానిస్టేబుల్ వెంకటేష్, హోంగార్డ్ బాలరాజు, ఏఆర్ పీసీ లక్ష్మణ్ణను మంగళవారం ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సురేందర్ పుట్టినరోజు ఇసన్నపల్లి ఆలయలలో ప్రత్యేక పూజలు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పుట్టినరోజు వేడుకలను ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండల స్థాయి నాయకులు, కార్యకర్తల నుండి పై స్థాయి నాయకుల వరకు అంగరంగ వైభవంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో గల శబరిమాత ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తమ నాయకుడైన జాజాల సురేందర్ కు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని శబరిమాత కు మొక్కుకున్నట్లు మాజీ వైస్ ఎంపీపీ మోదం నర్సింలు తెలిపారు. రామారెడ్డి మండల కేంద్రంలో కొలువైన ఇసనపల్లి కాలభైరవ స్వామి కి ప్రత్యేక పూజలు చేసి రాబోయే ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తప్పనిసరిగా మళ్లీ సురేందర్ గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వెల్మ రవీందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి మంగారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రమేష్ రావు, నవీన్ రెడ్డి,రామారెడ్డి మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ,కూతురు ఆదృశ్యం...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** భర్త తిట్టాడని భార్య కూతురితో సహా అదృశ్యమైన ఘటన పాల్వంచ మండలం పోతారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్యార వసంత (30) అనే గృహిణి తన భర్త తిట్టాడని అలిగి తన కూతురు హిరణ్య (7) తో సహా ఇంటి నుంచి ఈనెల 24న వెళ్ళిపోయింది. బంధు, మిత్రుల వద్ద ఆమె కోసం ఆరా తీయగా ఆచూకీ లభించలేదు. దీంతో భర్త గ్యార బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## బాసరలో ఇఫ్తార్ విందు



**చట్టం :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసంలో భాగంగా ముస్లిం సోదరులకు మాజీ శాసనసభ్యులు గడ్డి గారి విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మాజీ సర్పంచ్ సుదర్శన్ రావు కుమారుడు కార్తీక్ ఇంట్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండి కులమత బేధం లేకుండా మతాలకు అతీతంగా ముస్లిం సోదరులు కొందరు ఇటీవలే కొందరు అంజనమాల వేసుకున్న వారికి ఒక పూట భోజనం అందించగా ఎంతో సంతోషకరమైన విషయమని కొనియాడుతూ రంజాన్ మాసం శుభ సందర్భంగా ఇఫ్తార్ విందు అందించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణరావు శ్యాంసుందర్ మల్లయ్య కార్తీక్ కృష్ణ ఉపాధ్యాయులు గంగాధర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలి

- **జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.**



**చట్టం, రామగుండం:** సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై రామగుండం మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వచించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరైనారు. మహా ధర్నా కార్యక్రమం కు ముందు ఎన్.టి.పి.సి. మేడిపెల్లి సెంటర్ వద్ద జాన్ వెస్లీ కి స్వాగతం పలికి అక్కడినుండి మున్సిపల్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బైక్ ర్యాలీలో బాగంగా ఎఫ్.సి.ఐ. క్రాస్ రోడ్,మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు మరియు రాజేష్ థియేటర్ వద్ద ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర సీనియర్ నాయకులు బొజ్జా బిక్షమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పూలమాలలు వేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా ను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు పథకం తప్ప ఇంకేవి అమలు చేయలేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో కూడా రైతాంగాన్ని, విద్యను, వైద్యాన్ని, కార్మిక రంగాన్ని విస్మరించిందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో కూడా పేదలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సంపన్నుల కోసం పని చేస్తున్నాయని అన్నారు. దేశంలో పేద,దనిక అంతరాలు పెరిగిపోతున్నాయని దీనికి కారణం పాలకులేనని విమర్శించారు. దనిక,పేద అంతరాలు పెరగకుండా అందరూ సమానంగా ఉండేలా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఎం ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం భూపోరాటం చేసి 4 కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు ఆరువందల మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. వారు ఇప్పుడు ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టాలు ఇవ్వాలని, ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఎం ఆధ్వర్యంలో కార్పొరేషన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సర్వే చేశారని వాటిని పరిష్కరించాలని ఇప్పటికే అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన అన్నారు. అనేక డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ,మంచినీరు,పెన్షన్ల సమస్యలు ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా సింగరేణి, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, దీంతో పాటు బిల్డింగ్, ట్రాన్స్ పోర్ట్, హమాలీ తదితర అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు,సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించకుంటే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మహా ధర్నా సందర్భంగా సింగరేణి పర్మినెంట్ కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని, మున్సిపల్,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస 26 వేలు వేతనాలు పెంచి వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సింగరేణి పర్మినెంట్ ,కాంట్రాక్ట్, మున్సిపల్, భూ పోరాట కేంద్రాలను జాన్ వెస్లీకి వినతి పత్రాలు అందించారు. మహా ధర్నా అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎ.మహేశ్వరి వ్యవహరించ రాష్ట్ర కమిటీ సభ్యులు బిక్షమయ్య,భూపాల్ స్థానిక సమస్యలపై,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.యాకయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.ముత్యం రావు, ఎం.రామాచారి,జిల్లా కమిటీ సభ్యులు సారయ్య,శ్రీనివాస్,శంకర్,బిక్షపతి,శైలజ,గణేశ్, జ్యోతి,రవీందర్,అశోక్,నాయకులు నాగమణి,ఉపేందర్, సంజీవ్,లక్ష్మారెడ్డి, నాగలక్ష్మి, లతోపాటు సుమారు ఐదువందల మంది ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక లారీ డ్రైవర్లు సమయపాలన పాటించాలి

- **జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరియు ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, మరియు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హోల్డింగ్ పాయింట్స్ లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపిఉంచి, సమయపాలన ప్రకారం నడుచుకోవాలని పేర్కొన్నారు. ఇసుక లారీల ట్రాఫిక్ నియంత్రణకు రేగొండ కాటారంలో రెండు చెక్పోస్ట్ మరియు హోల్డింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని రేగొండలో ఎంటి ( ఖాళీ ) లారీలు, కాటారంలో ఇసుక లోడ్ లారీలు, పోలీసుల నిర్దేశిత సమయపాలన ప్రకారం నడుచుకోవాలని, ఉదయం, సాయంత్రం సమయపాలన పాటించాలని అన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణ, ఓవర్ స్పీడ్, పార్కింగ్ విధానం తదితర అంశాల అంశాలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లాలో కట్టుదిట్టంగా ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నామని, ఇసుక లారీ డ్రైవర్లు సైతం పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## గద్దర్ గళం అవార్డ్స్ లకు దరఖాస్తులకు ఆహ్వానం



**చట్టం, రామగుండం:** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి.ఎస్.ఎస్. ఎస్). వారి ఆధ్వర్యంలో,విశ్వవసు నామ సం॥ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, ఉభ య తెలుగు రాష్ట్రాలలోని . కవులకు, రచయితలకు, గాయకులకు, కళాకారులకు గద్దర్ గళం అవార్డ్స్ తో పాటు,పలు రంగాలలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు, పండితులకు, సంగీత, సాహిత్య, నృత్య, చిత్రలేఖన, శిల్ప, జానపద, మిమిక్రీ, ఇంద్రజాల, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, కోలాటం విద్య, వైద్య రంగాలలో సేవలందిస్తున్న వారికి. జాతీయస్థాయి మానవత వెలుగు అవార్డ్స్ 2025 .ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ తెలిపారు. ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకునేవారు . ఏప్రిల్ 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని. మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్ ను సంప్రదించగలరని సురభి శ్రీధర్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం, మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద మంజూరైన ₹4,02,500 విలువైన చెక్కులను తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి గారు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని అందజేయడంలో చేసిన ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు న్యాయం చేయడం, వారికి అవసరమైన సహాయం అందించేందుకు తన వంతు కృషి చేయడం ముఖ్యమైన బాధ్యతగా భావిస్తున్నానని ఆవుల రాజిరెడ్డి గారు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా అమలయ్యేలా చేయడానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం





**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొగుళ్లపల్లి బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొక బాలుడు తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం.స్థానికుల కథనం ప్రకారం చిట్యాల మండలం చింతకుంట రామాయపల్లి గ్రామానికి చెందిన మోత్కూరి రాములు (60) అనే వ్యక్తి ద్విచక్ర (టీవీఎస్ స్కూటర్) వాహనంపై మొగుల్లపల్లి బ్రిడ్జి మీదుగా జమ్మికుంట వైపు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఏపీ 16 5444 నెంబర్ గలది జమ్మికుంట నుండి భూపాలపల్లి వైపు వెళుతున్న బొగ్గు లారీ మొగుళ్ళపల్లి బ్రిడ్జి (సమ్మక్క సారలమ్మ గద్దెల సమీప) ప్రాంతంలో ఎదురెదురుగా ఢీకొనడంతో మోత్కూరి రాములు అక్కడికక్కడే మృతిచెందగా మృతుడి మనవడు ( 6),తీవ్ర గాయాలు అయ్యాయి సంఘటనా స్థలానికి చేరుకున్న మొగుళ్ళపల్లి పోలీసులు సహాయక చర్యలు చేపట్టి బాలుడిని మెరుగైన వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రీయ కృషి వికాస్ యోజన సబ్సిడీ పథకం దరఖాస్తు చేసుకోవాలి



**చట్టం, రామగుండం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని మహిళ రైతు లు రాష్ట్రీయ కృషి వికాస్ మిషన్ యోజన లో భాగంగా వ్యవసాయ యంత్రాల పరికరముల పథకం 2024 25 సంవత్సరం పథకం ద్వారా మండలానికి వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ద్వారా మహిళ రైతులకు అందజేయుటకు మహిళా రైతులు మండల రైతు వేదికలో వ్యవసాయ అధికారికి దరఖాస్తులను మార్చి 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కలువల సతీష్ కుమార్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూమండలంలో ని ప్రతి మహిళా రైతులకు ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రీయ కృషి వికాస్ మిషన్ యోజన వ్యవసాయ యంత్రాల పరికరముల పథకం 2024 25 సంవత్సరం పథకం ద్వారా మహిళా రైతులకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని ఈ పథకం ద్వారా ప్రభుత్వం మండలానికి అందించేటువంటి పరికరాలు బ్యాటరీ చేతి పిచికారి పంపులు 04, పధార్ స్ప్రేయర్లు, రోట్ వేటర్స్ ,కల్టివేటర్స్, కేజీ వీల్స్, రోడ్డు పడ్లర్స్, బ్రష్ కట్టర్స్, ట్రాక్టర్స్ నియోజకవర్గానికి 01 మండలానికి మొత్తం 12 పరికరాలు ఇవ్వటం జరుగుతుంది. దీనికి గ్రామంలోని ప్రతి మహిళలు చివరి తేదీ మార్చి 28వ తేదీలోపు సంబంధిత ధ్రువపత్రాలు ఆధార్ కార్డు, ఆర్ సి బుక్ నకల్, కుటుంబ సభ్యుల భూమి మొత్తం ధ్రువీకరణ పత్రం తాసిల్దార్ ద్వారా తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారి కలువల సతీష్ తెలిపారు.

## విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం



**చట్టం, రామగుండం:** పెద్దపెల్లి జిల్లా, గోదావరి ఖని, సంజయ్ నగర్, 11 డివిజన్లో. పరికిపండ్ల నరహరి ఐఏఎస్ నిర్మించిన ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి ద్వారా శంకర ఐ హాస్పిటల్ ఇన్చార్జ్ పరికిపండ్ల రామ్ ఆధ్వర్యంలో, ఆలయ ఫౌండేషన్ సభ్యులు లంక సురేష్(11th డివిజన్) సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లంక సురేష్ మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించాలని కోరుతూ వారు చేస్తున్న సేవలను కొనియాడారు. శిబిరం ద్వారా దాదాపు 300 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించాము. ఇందులో నుండి దాదాపు 100 మందికి కంటి సమస్యలు ఉన్న రోగులను హైదరాబాద్ నానాక్ రామ్ గూడాలోని శంకర్ ఐ విజన్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9652034500, శంకర ఐ హాస్పిటల్, బసంత నగర్, పెద్దపెల్లి జిల్లాను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో కీర్తి నాగర్జున, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, హాస్పిటల్ ఇంచార్జ్ పరికిపండ్ల రామ్, ఐత శివ(32rd division మాజీ కార్పొరేటర్), మహేష్ పటేల్, హాస్పిటల్ డాక్టర్ల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేసిన ఆర్ జి 1 ఏరియా జియం



**చట్టం, రామగుండం:** ఆర్ జి 1 జియం కార్యలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ మరియు చనిపోయిన NCWA ఉద్యోగుల డిపెండెంట్స్ 29 మందిలో 27 మంది పురుషులు, 2 ఇద్దరు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్ జి 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని ఆర్ జి 1 జనరల్ మేనేజర్ జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సి&ఎం.డి ఎన్. బలరాం IRS చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగుతుందని అన్నారు. మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే ఆన్ ఫిట్ అవటం ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరిత గతిన అవుతుందని అన్నారు. వీరికి ఆర్ జి 1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు. జాయిన్ కాబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని, అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి, తండ్రులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సిఎంఒఏఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంతరావు, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, నాయకులు రంగు శ్రీను, సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM